తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
12 మార్చి 2025
సంపుటి : 255
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## పెద్దకర్మ

స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర పాల్గుణ శు॥ తదియ

తేది. 02-03-2024 ఆదివారం రా॥ 8.08 ని॥లకు మా తల్లి గారైన



**శ్రీమతి వన్నాల విజయ (జయక్క) గారు**

స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.

తేది : 12-03-2025 బుధవారం రోజున ఏకాదశదినకర్మ, మహదాశీర్వాచనము జరుగును.

కావున తామెల్లరు విచ్చేసి, మా తామెల్లరు విచ్చేసి, మా తల్లి గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి.

తేది: 12-03-2025, బుధవారం రోజున మధ్యాహ్నం 12.30 గం॥లకు

కార్యస్థలము : పెద్దకరమ్మ పూజ, అడ్వకేట్స్ కాలనీ, హన్మకొండ.

సహపంక్తి భోజనం : డి-కన్వేన్షన్ హాల్, హంటర్‌రోడ్, హన్మకొండ.

భర్త : వన్నాల శ్రీరాములు, మాజీ శాసన సభ సభ్యులు

కుమారులు : డా॥వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బి.జె.పి.

అరవింద్ కుమార్, రాజేష్ కన్నా కోడళ్లు, మనుమరాళ్ళు-మనమలు

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
12 మార్చి 2025
సంపుటి : 255
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## రెండు నెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

- కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,తరంగాలు :** రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో

-మిగతా 2 లో



## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

- దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన
- గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం
- కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**ములుగు,తరంగాలు :** తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు.

-మిగతా 2 లో



## ఆగమైపోతున్న తెలంగాణ రైతన్న

- నీళ్లు లేక..కరెంట్ రాక వ్యవసాయం అధోగతి
- మరోమారు కాంగ్రెస్‌పై మండిపడ్డ కేటీఆర్

**హైదరాబాద్, తరంగాలు :** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నా పట్టించుకునే నాథులు లేరని అన్నారు. చేతికొచ్చిన పంటలు

-మిగతా 2 లో





## టన్నెల్ లోకి రోబో

**110 మందితో కూడిన రెస్క్యూ టీం కూడా**

- ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్
- గల్లంతైన ఏడుగురి కోసం సర్చ్
- నాన్ స్టాప్ గా వస్తున్న నీటి ఊట..

**నాగర్‌కర్నూలు,తరంగాలు :** ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల

-మిగతా 2 లో




## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

**హైదరాబాద్,తరంగాలు :** ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్

-మిగతా 2 లో

## గద్దర్ అవార్డులకు ఆహ్వానం

**-13 నుంచి దరఖాస్తుల స్వీకరిస్తామని వెల్లడి**

**హైదరాబాద్,తరంగాలు :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'గద్దర్ అవార్డ్స్'ను ఈ ఏడాది ఉగాది నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఎంట్రీలను ఆహ్వానించింది. అయితే అనుకోని కారణాల వలన ఈ వేడుక ఉగాది నుంచి ఏప్రిల్ మొదటివారంలో నిర్వహించబోతున్నట్లు తెలుస్తోంది.

-మిగతా 2 లో





## మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ

**అత్యున్నత పురస్కారంతో సత్కారం**

**న్యూఢిల్లీ,తరంగాలు :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ..

-మిగతా 2 లో

# నేను అసెంబ్లీకి వస్తున్నా, అంతా సిద్ధం కండి



- అసెంబ్లీలో సమస్యలపై పోరాడుదాం
- ప్రభుత్వ తీరును సహేతుకంగా ఎండగడదాం
- బీఆర్‌ఎస్‌ఎల్పీలో సమావేశంలో కేసీఆర్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్,తరంగాలు :** బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి , అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా..మీరంతా రావాలి..సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు.

-మిగతా 2 లో



## నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- ప్రభుత్వాన్ని నిలదీసేలా బీఆర్‌ఎస్ సన్నద్ధం

**హైదరాబాద్,తరంగాలు :** బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు

-మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# నేను అసెంబ్లీకి వస్తున్నా అంతా సిద్ధం కండి

(మొదటి తరువాయి)

మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశాల్లో మాట్లాడే అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. 'హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి సుదీర్ఘంగా వివరించాలి. పదేళ్లలో బీఆర్ఎస్ నాలుగు లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ 14 నెలల్లోనే లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసింది. అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు చేయడం లేదు. రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్స్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలు ఎండగట్టాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలి..' అని మాజీ సీఎం కేసీఆర్ సమావేశంలో తెలిపారు.

# ఆగమైపోతున్న తెలంగాణ రైతన్న

(మొదటి తరువాయి)



ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కేటీఆర్ అన్నారు. అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనం లో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తళ్లు దుంకాయని కేటీఆర్ గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషంగా ఉన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు, కరంటు ఇవ్వరు, విత్తనాలు దొరకవు, ఎరువులు ఉండవు, అన్ని గండాలు దాటుకుని పంటలు పండిస్తే కొనుగోళ్లు ఉండవు అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో పండగలా వ్యవసాయం ఉండే అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతపై కక్షగట్టి వ్యవసాయాన్ని ఆగంపట్టించారని మండిపడ్డారు.

# టన్నెల్ లోకి రోబో

(మొదటి తరువాయి)



ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది.శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల




(మొదటి తరువాయి)

విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.

# గద్దర్ అవార్డులకు ఆహ్వానం

(మొదటి తరువాయి)

దీనికి సంబంధించి ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తాజాగా స్పష్టత ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014) నుంచి 2013 వరకు ఒక్కో సినిమాకు ఉత్తమ చలన చిత్రం అవార్డును ఇవ్వబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ అవార్డుల విధివిధానాలను ఇటీవల ఖరారు చేసిన ప్రభుత్వం, మార్చి 13 నుంచి దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. వేడుకలలో సినిమా నటులతో పాటు దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు ఐక్యతను పెంపొందించే సాంసృతిక విద్యా, సామాజిక ఔచిత్యం, జాతీయ సమైక్యతను ప్రోత్సహించే చిత్రాలు, బాలల సినిమాలు, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర ఆధారిత చిత్రాల విభాగాల్లో ప్రభుత్వం పురస్కారాలు ఇవ్వనుంది. ఇవే కాకుండా తొలి ఫీచర్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ వంటి విభాగాల్లోనూ ఈ అవార్డులను ప్రదానం చేయాలని భావిస్తోంది. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణలు రాసిన వారికి, నటీనటులు, సాంకేతిక నిపుణులకు కూడా ఈ గౌరవాన్ని అందించనున్నారు. అలాగే తెలంగాణ సినిమా రంగంలో అసాధారణ సేవలు అందించిన పైడి జయరాజ్, కాంతారావు పేర్లతో కూడా ప్రత్యేక పురస్కారాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది.తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకూ ఈ అవార్డును ఇవ్వనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పైడి జయరాజ్, కాంతారావు, ఎం.ప్రభాకర్‌రెడ్డి పేర్లతో అవార్డులు కొనసాగించాలని నిర్ణయించింది.

## మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హోలీకి పది రోజులే ఉంది. ఈ సారి హోలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

## నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

(మొదటి తరువాయి)

ఆదివాసీలు వారి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50 లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ.. 'ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది.కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

## రెండు నెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

(మొదటి తరువాయి)

సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి - భువనగిరి - చౌటుప్పల్ వరకు ఆర్‌ఆర్‌ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# చెవిటి,మూగ యువకుణ్ణి మోసం చేసిన బోడి వెంకటమ్మ

**-అనాధనని పెండ్లి చేసుకుని వారం రోజులకే ఉడాయించిన బోడి వెంకటమ్మ**



ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి11(తరంగాలు) ఖమ్మం: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కారుమంచి రాజారావు అనే (చెవిటి,మూగ)యువకుణ్ణి,బోడి వెంకటమ్మ అనే యువతి,నేను అనాదనని మోసం చేసి పెళ్ళిచేసుకుని,వారం రోజులకే తాళిబొట్టు,కాళి మెట్టలతో పరారైంది.వివరాల్లోకి వెళితే, ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం,సదాశివపురం గ్రామంలో కారుమంచి రాజారావు(చెవుడు,మూగ) అనే యువకుడికి 35 సంవత్సరాలు ఉన్నాయి.తన తల్లి కమలమ్మ కుమారునికి వివాహం చేద్దామని ఆలోచనలో ఉండగా,హైదరాబాదులో నివాసం ఉంటున్నటువంటి కమలమ్మ చిన్న అన్న అయినటువంటి బొజ్జ వెంకన్న కు బోడి వెంకటమ్మ పరిచయం అయింది. ఈ అమ్మాయిని మా మేనల్లుడికి ఇచ్చి పెళ్లి చేస్తే బాగుంటుందని వెంకటమ్మతో మాట్లాడినప్పుడు నా వివాహం చేయడానికి మధ్యవర్తి ఉన్నాడు అని వెంకటమ్మ చెప్పింది. వెంకటమ్మ చెప్పిన వెంటనే వెంకన్న మధ్యవర్తితో మాట్లాడినప్పుడు 80 వేల రూపాయలు ఇస్తే ఈ అమ్మాయి వివాహాన్ని జరిపిస్తాను అన్నాడు మధ్యవర్తి.వెంకన్న మధ్యవర్థితో మాట్లాడి 25 వేల రూపాయలకు వివాహ సంబంధం కుదిరించి, తన చెల్లి అయినటువంటి కమలమ్మ తో అలాగే గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడినపుడు కమలమ్మ నాకు 10000 మాత్రమే చేత అవుతుంది.నేను 25000 ఇవ్వలేను అని అన్నది.ఆ మాటకు వెంకన్న నీవు 20,000 ఇవ్వు నేను 5000 జమ చేసి కడతాను అన్నాడు. నా దగ్గర అన్ని డబ్బులు లేవని కవలమ్మ గ్రామ పెద్దల సమక్షంలో తన అన్న అయిన వెంకన్న తో చెప్పింది. ఈ సమయంలో గ్రామ పెద్దలు వెంకటమ్మని రాజారావును వివాహం చేసుకొనుట ఇష్టమేనా అని అడిగినప్పుడు వెంకటమ్మ ఇష్టమే అని చెప్పింది. మరల పెద్దలు వెంకటరమణను ఇంకొక ప్రశ్నవేశారు.నీకు తల్లిదండ్రులు,అన్నదమ్ములు ఉన్నారా అని అడిగారు పెద్దలు.కానీ వెంకటమ్మ చెప్పిన సమాధానం నాకు ఇదివరకే పెళ్లయింది,నాకు ఒక కుమారుడు ఉన్నాడు వాడి పేరు విజయ్,తల్లిదండ్రులు లేరు నా చిన్నతనంలోనే చనిపోయారు.మాది స్వగ్రామం మోతే మండలం రాంపురం గ్రామం అని చెప్పింది.నాకు మా మామయ్య,దూరపు బంధువైన మా బాబాయి ఉన్నారు అని చెప్పింది. దీనిలో ఇంకొక అబద్ధం ఏమిటి అంటే నాకు నా కుమారునికి ఆధార్ కార్డు కూడా ఇప్పుటి వరకు లేవు అని చెప్పడం విశేషం. దీనికి తోడు తన పేరు కూడా సక్రమంగా చెప్పలేదు. బోడి వెంకటమ్మ గా ఫోన్ ట్రూ కాలర్ లో ఉంటే, వెంకటరమణ అని మాత్రమే చెప్పింది.కనీసం తన ఇంటిపేరు కూడా చెప్పలేదు. అయినా గాని వెంకటమ్మ చెప్పిన దాన్ని గ్రామ పెద్దలు గాని కుటుంబీకులు గాని పట్టించుకోలేదు. వెంకటమ్మ అనాధ అని గ్రామ పెద్దలు,రాజారావు తల్లి కమలమ్మ, కమలమ్మ పెద్ద కుమారుడు అప్పారావు,పెద్ద కోడలు ధనలక్ష్మి నమ్మారు. రాజారావుకి పెళ్లి చేసుకుందామని అనుకున్నారు.2025 ఫిబ్రవరి 3వ తారీకున వివాహ తేదీ నిర్ణయించారు పెద్దలు.ఈలోపు కథ మలుపు తిరిగింది.వెంకన్న నేను మధ్యవర్థితో మాట్లాడుతాను మాట్లాడినప్పుడు మధ్యవర్తి 10 వేలకు ఒప్పుకోలేదని,రెండు రోజులు తర్వాత వెంకన్న వెంకటమ్మని తీసుకుని హైదరాబాద్ హయత్ నగర్ కు వెళ్ళిపోయాడు.అక్కడ వెంకటమ్మ మధ్య,వెంకన్న మధ్య ఏమి జరిగిందో ఎవరికీ తెలియదు. గ్రామ పెద్దలకు చిన్న ఆలోచన వచ్చింది.ఈ రోజుల్లో ఆధార్ కార్డు లేని వారు ఎవరున్నారనే సందేహం గ్రామ పెద్దలకు కమలమ్మకు,తన రక్త బంధువులకు కలిగింది.అయినా కానీ మరల ఆలోచించి అనాధను అంటుందని,తనను వివాహం చేసుకుంటే తనకు కూడా ఒక కుటుంబం ఉంటుందని మానవత్వంతో ఆలోచన చేశారు గ్రామ పెద్దలు,కమలమ్మ కుటుంబ సభ్యులు.అనుకోని విధముగా వెంకటమ్మ హైదరాబాద్ వెళ్ళిన రోజు రాత్రి కమలమ్మ మరిది ఆదాం పాస్టర్ కు ఫోన్ చేసి హైదరాబాద్ హయత్ నగర్ లో జరిగిన విషయం అంతా చెప్పింది. మధ్యవర్తి ఎవరూ లేరు, వెంకన్న మాత్రమే మధ్యవర్తి, ఆయనకు మాత్రమే కమలమ్మ ఇచ్చే డబ్బులు చెందాలని అన్నాడని చెప్పింది.అలాగ చెప్పి నేను మీ అబ్బాయిని చేసుకోవడం నాకు ఇష్టమే అని చెప్పింది.ఈ విషయాన్ని పాస్టర్ ఆదాం కమలమ్మ అల్లుడైనటువంటి నాగభూషణానికి చెప్పాడు. నాగభూషణం కూడా ఆలోచించి ఆధార్ కార్డు లేదని చెప్పింది, అన్ని పొంతన లేని సమాధానాలు చెబుతుందని వెంకటమ్మ కి ఫోన్ చేసి నీ గురించి నేను ఎంక్వైరీ చేస్తాను ఒక రెండు రోజులు టైం ఇవ్వమని అడిగాడు. అందుకు గాను వెంకటమ్మ ఎంక్వయిరీ ఎందుకు అన్నయ్య చేసుకుంటే చేసుకోండి లేకపోతే లేదు అని అన్నది. నాగభూషణం కూడా కొద్దిగా జాలిపడి,ఆడపిల్ల కదా అనే ఆలోచనతో నా బావమరిదికి చేసుకుందాం అని హైదరాబాదు నుండి సదాశివపురానికి తీసుకొని వచ్చాడు.2025 ఫిబ్రవరి 3వ తారీకున 80 వేల రూపాయలు ఖర్చుపెట్టి వివాహం జరిపించారు. ఇప్పుడే అసలు కథ మొదలైంది. వివాహం అయిన తెల్లవారి నుండి వెంకటమ్మకు భర్త మీద,అత్త మీద,భావ మీద,గౌరవం లేకుండా పోయింది. అయినా కానీ కొత్త గా పెళ్లయింది కనుక ఓపికతో భరించారు వారం రోజులపాటు. అత్త కమలమ్మ తన కోడలైన వెంకటమ్మ ని పెద్దలంటే గౌరవం లేకుండా పోయింది నీకు అని మందలించింది. అత్త మందలించినందుకుగాను తన కుమారుని వెంటబెట్టుకొని నేను నా కొడుకుని రాంపురం పంపించి వస్తానని చెప్పి మరల హయత్ నగర్ వెళ్ళిపోయింది ఎనిమిదవ రోజున. ఎంతమంది ఫోన్ చేసినా నేను రాను మీ తాళిబొట్టు,మెట్టెలు మీరు తీసుకోండి అని సమాధానం చెపుతూ మరల వారం రోజులు గడిపింది.దీనికి సంబంధించిన ఫోన్ కాల్ రికార్డ్స్ కమలమ్మ దగ్గర ఉన్నాయి.ఎంతమంది సర్ది చెప్పినా నీ జీవితాన్ని నాశనం చేసుకోకు నీకు ఒక కుమారుడు ఉన్నాడు వాడి జీవితం ఆగమయిద్ధి అని చెప్పిన గాని వినలేదు. వెంకటమ్మ వెళ్లిన ఎనిమిదో రోజున మధ్యాహ్నం వెంకటమ్మ ఫోన్ కి ఫోన్ చేసినప్పుడు ఒక ట్రాంజెండర్ సహోదరి ఫోన్ ఎత్తి మాట్లాడి వెంకటమ్మ ఒక వ్యభిచారి, గత మూడు సంవత్సరాలు క్రితమే ఒక లారీ డ్రైవర్ ని అలవాటు పడింది, లారీ డ్రైవర్ కాక ఎవరు 500,1000 రూపాయలు ఇస్తే వారి దగ్గరే ఉంటది.వెంకటమ్మ మంచిది కాదు అని ఆ ట్రాంజెండర్ సహోదరి చెప్పింది. దీనికి సంబంధించిన ఫోన్ కాల్ రికార్డులు కూడా ఉన్నాయి. అయినా కానీ మరలా ఫోన్ చేసి జరిగినవన్ని మర్చిపోతామ్ వచ్చి నీ కాపురాన్ని సక్కపెట్టుకొని అని ఫోన్ చేసినా గాని నేను రాను అని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పింది. మొత్తానికి మాటలు రాని,చెవులు వినబడని,ఒక వికలాంగుని మోసం చేసింది. కానీ వెంకటమ్మకు తల్లి తండ్రి కూడా ఉన్నారు.వెంకటమ్మ ద్వారా మోసపోయిన వారు ఇంకా ఎంతమంది ఉన్నారొ తెలియదు.వెంకటమ్మ ద్వారా ఎవరు మోసపోకూడదని ఈ వార్త ప్రచురము చేయడము జరిగింది.

# కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గా తుము నవీన్ యాదవ్

**-నవీన్ యాదవ్ ని నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మేంగని మనోహర్**



కసముద్రం, మార్చి 11, (తరంగాలు) కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గా తూము నవీన్ యాదవ్ ని నియామకం చేసిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ ..ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందని తెలంగాణ కెసిఆర్ నాయకత్వంలోనే పచ్చని మాగానంగా ఉండేదని కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి పాలనలో ఎడారిలా మారిందని అన్నారు.ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన మాజీ మంత్రి వర్యులు కల్వకుంట్ల కేటీఆర్ గారికి , మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కి , మాజీ ఎంపీ మలోత్ కవితమ్మ కి , ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్ , రవీందర్ రావుకి , కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ కి , మానుకోట యువజన నాయకులు మురళీధర్ రెడ్డి , రఘువీర్ రాథోడ్ కి , కేటీఆర్ సేన జిల్లా ఇంచార్జ్ తరుణ్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు ..మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కేటీఆర్ సేన సోషల్ మీడియాను బలోపేతం చేస్తామన్నారు అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఈరోజు అహమీలు నెరవేర్చకుండా వూటగడుపుతూ పూటకు ఒక మాట మార్చుతూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ కాలం వెళ్ళదీస్తునరన్నారు. అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీరు కేంద్రంలో బీజేపీ తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును పూర్తిగా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ రెండు పార్టీలను దోచిగా నిలబెడతామన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు 420 హామీలు నెరవేర్చేదాక ప్రజల్లో ఎప్పటికప్పుడు నిలదీస్తామన్నారు కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్షా అని మల్లొకసారి కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేసుకునేదాకా విశ్రయించమన్నారు తెలంగాణ రైతాంగానికి పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యేవరకు రైతు భరోసా అందరి రైతులకు అందే వరకు మా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# టెస్కాబ్ చైర్మన్ మార్నేనిని కలిసిన

**కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు తూల్ల రవి**



తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావును కాంగ్రెస్ ఎస్సీ విభాగం

వర్దన్నపేట,11మార్చి,తరంగాలు: నూతనంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయిన తూల్ల రవి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావును కలిశారు. మంగళవారం హనుమకొండలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ల్యాబర్తి మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్, ఎస్సిఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ గర్ షాది ఖానా డెవలప్మెంట్ నూతన కమిటీ ఎన్నిక



మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 11 (తరంగాలు) మహబూబాబాద్ పట్టణంలోని కంకర్ బోర్డ్ లో గల ఉర్దూ ఘర్ షాదిఖాన డెవలప్మెంట్ కమిటీ ని మహబూబాబాద్ పెద్దలు యువకుల ఆధ్వర్యంలో డెవలప్మెంట్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది 2001లో శంకుస్థాపన చేసిన శాదిఖాన ఎటువంటి అభివృద్ధిని నోచుకోలేదు నేటికి నిరుపయోగంగానే ఉన్నది మౌలిక వసతులు లేకపోవడంతో అది నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంటుంది. మహబూబాబాద్ పట్టణంలో సుమారు 16,వేల మంది ముస్లిం జనాభా ఉన్నారు అయినా అభివృద్ధికి నోచుకోవడం లేదు. జిల్లా ఏర్పాటుతోనైనా మెరుగుపడుతుందని మహబూబాబాద్ ముస్లింల చిరకాల స్వప్న నెరవేరుతుందని ఆశిస్తూ ఎన్నో రోజులు ఎదురు చూస్తున్న ఆ ఆశ నెరవేరలేదు. పట్టణంలోని ముస్లిం నవ యువకులు పెద్దలు ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తూ అభివృద్ధికి నోచుకోని షాదీఖాన గురించి మహబూబాబాద్ లోని ముస్లిం యువకులు పెద్దలు అందరు కలిసి మహబూబాబాద్ లోని కంకర బోర్డ్ షాదీఖానా డెవలప్మెంట్ కమిటీని చేయడం జరిగింది ఈ కమిటీ ఆధ్వర్యంలోనే షాది ఖానా పనులను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఈ షాదిఖాన డెవలప్మెంట్ కమిటీ కి మహబూబాబాద్ లోని ముస్లింలందరూ సహకరించాలని మా యొక్క మనవి సభ్యుల యొక్క వివరాలు మహమ్మద్ ఇక్బాల్, షేక్ ఆసిఫ్ అలీ, మహమ్మద్ ఫజల్, మహమ్మద్ అఫ్జల్ ,మొహమ్మద్ యాకుబ్ పాషా ,మొహమ్మద్ జాకీర్, మహమ్మద్ ఇస్మాయిల్ సయ్యద్ ఇమామ్ హుసేన్ , షేఖ్ ఫయాజ్ , నయీం , ఫహాద్ హుస్సేన్, మొహమ్మద్ పాషి,అమీర్ ఖాన్ , ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డు కాదు

## గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ మాజి కార్పొరేటర్ బోడ డిన్నా



పర్వతగిరి,ఫిబ్రవరి 11,(తరంగాలు): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్వేరోస్ నాయకులు గారే జయరాజ్ ఆద్వర్యం లో వరంగల్ కార్పొరేషన్ మాజి కార్పొరేటర్ మరియు ఎడ్యుకేట్ ఏ జనరేషన్ ఆర్గనైజేషన్ ఇన్చార్జి బోడ డిన్నా పదవతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎడ్యుకేట్ ఏ జనరేషన్ ఆర్గనైజేషన్ ఇన్చార్జి బోడ డిన్నా పాల్గొని మాట్లాడుతూ ...విద్యార్దులు కష్టపడి చదివి ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డుకాదనీ,అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో జీవితం లో ముందుకెళ్లాలని అన్నారు.పర్వతగిరి మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష సమయం సమీపిస్తునందున ఆందోళనకు,ఒత్తిడికి గురి కావద్దని,ప్రణాళిక ప్రకారం చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి మార్కులు సాధించవచ్చని అన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియ సల్మా మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, వరంగల్ జిల్లా నాయకులు తేజస్విని, జోనల్ నాయకులు యకయ్య, బానోత్ రమేష్, రాహుల్ పాల్గోన్నారు.

# బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన పెద్ది



నర్సంపేట మార్చి 11 తరంగాలు: బి ఆర్ ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పార్టీ అధిష్టానం సమాయత్తం అవుతున్నట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చేనెల ఏప్రిల్ 27వ తారీకున పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు దానికోసం సభాస్థలిని మంగళవారం వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, లంక రాజగోపాల్ మరియు జిల్లా పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తేనేటి విందులో పాల్గొన్న మంత్రి పొంగులేటి,



**పాలేరు ఆర్సీ 11మార్చి (తరంగాలు).**
కూసుమంచి మండలం లో గురవయ్య గూడెం గ్రామస్తులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి ఆహ్వానం మెరకు,వారి కుమార్తె వివాహం జరిగిన సందర్భంగా ఏర్పాటు చేసిన తేనీటి విందులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టి జిఐడిసిచైర్మన్ మువ్వా విజయబాబు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వర్ణ కుమారి, కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన

**-పిఏసిఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**





**వర్ధన్నపేట,11మార్చి, తరంగాలు:**
క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు వర్ధన్నపేట పిఏసిఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా బహుమతులు అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలు బండౌతపురం గ్రామ యూత్,అంబేద్కర్ యూత్ సభ్యులకు వర్ధన్నపేట పిఏసిఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చీటూరి అశోక్ లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ నాయకుడు చీటూరి రాజు,గ్రామ మాజీ సర్పంచ్ దానియేలు,సలీమ్,శివ కుమార్,సృజన,నరేష్, సుధీర్,అభిషేక్,మణి,తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ శిక్షణ శిబిరం



**పర్వతగిరి,ఫిబ్రవరి 11(తరంగాలు):**
పర్వతగిరి మండల మహిళలకు, విద్యార్థులకు వేసవి సెలవులలో ఆర్ డి ఎఫ్ వనిత అచ్యుత పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ పై అవగాహన మరియు టాలీ లో శిక్షణ ఇవ్వబడుతుందని,ఆసక్తిగల మహిళలు, గృహిణిలు, విద్యార్థులు కళాశాలకు విచ్చేసి పేరుని నమోదు చేసుకోవచ్చుని కళాశాల ప్రిన్సిపల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కోర్సు వివరాలు గురించి తెలుపుతూ..కోర్సు వ్యవధి 45 రోజులనీ,కోర్సు ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభమవుతుందని, ప్రతిరోజూ రెండు గంటల సమయంలో ఒక గంట క్లాస్ మరొక గంట ప్రాక్టీసు ఉంటుందని, 24 గంటల ఇంటర్నెట్ సదుపాయంతో క్లాసులు నిర్వహిస్తామని, కోర్సులో చేరాలని ఆసక్తి ఉన్న వారు వివరాలకు 9490379775,9494921759 నెంబర్లను సంప్రదించవచ్చని అన్నారు.

# కూసుమంచి సంత సమస్యలను పరిష్కరించాలి..

**-బీసీ సంఘం పాలేరు ఇంచార్జీ పోశం నాగార్జున..**



**పాలేరు ఆర్సీ 11మార్చి (తరంగాలు).**
ప్రతీ సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంత. సమస్యలకు నిలయంగా మారిందని, తెలంగాణ బీసీ సంఘం పాలేరు డివిజన్ ఇంచార్జీ పోశం నాగార్జున్ విమర్శించారు. మండల కేంద్రానికి వివిధ సమస్యపై అన్ని గ్రామాల ప్రజలు వందలాది మంది ప్రతీ రోజు వస్తూ,పోతూ ఉంటారని, సోమవారం మరీ ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తారని,సంత నిర్వహణతో శివాలయం రోడ్డులో విపరీతమైన రద్దీ ఏర్పడి నడిచి వెళ్లే ప్రజలు వాహనదారులు అనేక రకాల ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..గ్రామ పంచాయితీకి కూసుమంచిలో లక్షల రూ. ఆదాయం వస్తున్నా, సంత కాంట్రాక్టర్లు లక్షలాది రూ. సంపాదిస్తున్నా సంత కోసం సరైన స్థలం, మౌళిక వసతులు కల్పించుటలో విఫలం చెందారని,విమర్శించారు. మండల స్థాయి అధికారులు ఇక్కడే అనేక శాఖలలో విధులు నిర్వర్తిస్తున్నా ,ఈ సమస్యను పోలీసు శాఖా పరిధిలోనిది అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు.ఈ రద్దీ మూలంగా అంబులెన్సు సైతం వెళ్లే మార్గం లేక అత్యవసరమైన క్షతగాత్రులు సైతం అనేక విధాలుగా ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా మండల అధికారులు శివాలయం మార్గంలో సంతను నిలుపుదల చేసి ప్రత్యామ్నాయ మార్గం అలోచించి వేరే ప్రదేశంలో ప్రజలకు అందుగుబాటులో ఉండే విధంగా సంత స్థలాన్ని ప్రజలు అందించాలని కోరారు. ఈ సమస్యపై మంగళవారం స్థానిక రెవిన్యూ కార్యాలంలో తాశీల్దార్ కరుణ శ్రీని కలిసి వినతిపత్రాని అందజేశారు.వెంటనే స్పందించి తాశీల్దార్ మాట్లాడుతూ... రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుష్టికి తీసుకెళ్లి త్వరలోనే సంత సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో... తెలంగాణ బీసీ సంఘం పాలేరు ఇంచార్జ్ పోశం నాగార్జున, కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి శీలం రవి, రెడ్డ బోయిన పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# బేస్ బాల్ క్రీడలో జాతీయస్థాయిలో రాణించాలి

**-కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్**



**కేసముద్రం,మార్చి 11, (తరంగాలు)**
బేస్ బాల్ క్రీడలో పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలని మరిన్ని పథకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ అన్నారు. ఇటీవల సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జరిగిన బేస్బాల్ సబ్ జూనియర్స్ పోటీల్లో కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయిలో రన్నర్స్ గా నిలవడం పట్ల పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. క్రీడలకు తాను ఎల్లవేళలా సహకారం అందిస్తానని జాతీయస్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ప్రోత్సాహకాన్ని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు ఖాళీ సమయంలో పాఠశాలలో బేస్బాల్ క్రీడ ప్రాక్టీస్ చేయాలని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రిన్సిపాల్ సూచించారు. క్రీడాభివృద్ధికి కృషి చేస్తూ పాఠశాల విద్యార్థులను జాతీయ స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో బేస్బాల్ గ్లోవ్స్ బాలును పాఠశాల విద్యార్థులకు అందించిన బేస్బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ ప్రభాకర్ను ఈ సందర్భంగా అభినందించారు. జిల్లాకు సాధించిన రన్నర్స్ కపును పాఠశాల క్రీడాకారులు ప్రిన్సిపాల్ కు చూపించి సంబరపడ్డారు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు బేస్బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, పాండురంగ దుర్గాప్రసాద్, పిడి లలిత,శ్రీదేవి, రమేష్, చంద్రమోహన్, వీరబాబు, పూర్ణచందర్, చంద్రశేఖర్, సోమయ్య, పార్థసారథి కృష్ణ విజయ కుమారి యాకయ్య, వీర ప్రకాష్, నాగరాజు ఫిలిప్, శ్వేత, రేఖ, సురేందర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూమిలో నిర్మిస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

**-ఎంసీపీఐ మండల కన్వీనర్ మద్రిపెల్లి మొగిలి డిమాండ్**



**కేసముద్రం,మార్చి 11, (తరంగాలు)**
కేసముద్రం మండలం కేసముద్రం రెవెన్యూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి ఉన్న సర్వేనెంబర్ 399లో నిబంధనల విరుద్ధంగా రెండు రైస్ మిల్లులను నిర్మిస్తున్నారని వెంటనే రైస్మిల్ల నిర్మాణాన్ని నిలిపివేయాలని భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఎంసిపిఐ) కేసముద్రం మండల కన్వీనర్ మద్రిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. ఈ మేరకు కేసముద్రం తహసిల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహసిల్దార్ ఎర్రయ్య కు మంగళవారం ఎం సి పి ఐ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎం సి పి ఐ మండల కన్వీనర్ మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ కేసముద్రం మునిసిపాలిటీగా తేది 25-01-2025న ఏర్పాటైందని. ఇదే మునిసిపాలిటీలో కేసముద్రం విలేజి గ్రామపంచాయతీ విలీనం అయిందని తెలిపారు. మునిసిపాలిటీలో విలీనం అవుతున్నట్లు ముందే గ్రహించిన పంచాయతీ కార్యదర్శి, అతనికి సహకరిస్తున్న ఎన్ఎంఆర్ సిబ్బంది కలిసి గ్రామపంచాయతీ పరిధిలో కేసముద్రం రెవెన్యూ గ్రామంలోని కోరుకొండపల్లి శివారులోని కట్టుకాల్వ ప్రాంతంలో అసైన్డ్ సర్వే నెంబరు 399 యందు రెండు రైస్ మిల్లుల నిర్మాణానికి అనుమతి ఇచ్చినట్లు ఆరోపించారు. ప్రభుత్వ అసైన్డ్ సర్వే నెంబరు భూములను అమ్మడంగాని, కొనడం గాని చేయడం నిషేధం ఉందని, అలాంటిది పలువురు వ్యాపారులు ఇట్టి అసైన్డ్ భూమిని నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసినట్లు తెలిపారు. వారికి భూమిపై ఎలాంటి హక్కులు లేకున్నప్పటికీ అసైన్డ్ భూముల్లో రైస్ మిల్లుల నిర్మాణానికి గ్రామపంచాయతీ అధికారులు అసైన్డ్ నిబంధనలకు విరుద్ధంగా అనుమతిని ఇచ్చినట్లు ఆరోపించారు. దీనిపై వెంటనే జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు, మునిసిపల్ కమీషనర్ స్పందించి అసైన్డ్ భూముల్లో అక్రమంగా నిర్మాణం అవుతున్న రైస్ మిల్లులను వెంటనే నిలిపివేయాలని, అట్టి భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ జిల్లా కమిటీ సభ్యుడు జాటోత్ బిచ్యా నాయక్, మండల కమిటీ సభ్యుడు ఉల్లి ప్రతాప్ పాల్గొన్నారు.

# వన్నాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**హన్మకొండ,11మార్చి, తరంగాలు:**
ఇటీవల సతీ వియోగం కలిగిన వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వన్నాల శ్రీరాములును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం పరామర్శించారు. వన్నాల శ్రీరాములు సతీమణి వన్నాల విజయలక్ష్మీ హఠాన్మరణం గురించి ఎర్రబెల్లి దయాకర్ రావు అడిగి తెలుసుకొన్నారు.వన్నాల విజయలక్ష్మీ మరణం పట్ల ఎర్రబెల్లి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వన్నాల శ్రీరాములు అతని ముగ్గురు కుమారులు డాక్టర్ వన్నాల వెంకట రమణ,వన్నాల అరవింద్ కుమార్,వన్నాల రాకేష్ ఖన్నా లకు సానుభూతి తెలిపి



మనోధైర్యాన్ని నింపారు.దివంగత వన్నాల విజయలక్ష్మీ దశదినకర్మ హంటర్ రోడ్ లోని డీ కన్వెన్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేయగా ఎర్రబెల్లి దయాకర్ రావు అదే రోజు ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణలో భాగంగా విజయవాడ హైకోర్టు కు హాజరు కావలసి ఉన్నందున మంగళవారం వన్నాల శ్రీరాములు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ కోశాధికారి గజ్జెల్లి రవిందర్,తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





-భూపాలపల్లిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి రూ.200 కోట్లు మంజూరు..

**గణపురం, మార్చి 11(తరంగాలు):** పేద, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు మంగళవారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా మన భూపాలపల్లికి అవకాశం లభించింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి రూ.200 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ, ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ స్కూల్ మంజూరుతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుందని అన్నారు. కాగా, రూ.200 కోట్ల నిధులు మంజూరు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో అద్భుతమైన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, అందులో విద్యా బోధన చేసే ఉపాధ్యాయులకు కూడా అక్కడే వసతి కల్పించడానికి గృహ సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. విద్యార్థులకు అన్ని వసతులతో పాటు సాంకేతికంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ విద్యా బోధన చేయడానికి డిజైన్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ సభ్యులు దబ్బేట రమేష్ ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానం చేశారులి

# నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేరుస్తా ఎమ్మెల్యే కడియం





-మండలంలోని అన్ని గ్రామాలకు గోదావరి జలాలు తీసుకువస్తా

-మండలంలో 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 11(తరంగాలు ):** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నియోజకవర్గప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుందుకు, నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగు నీరు, ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు, ప్రతీ గ్రామానికి బీటీరోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులను చేయాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లపైగా నిధులు తీసుకువచ్చానని తెలిపారు. ఈ 800కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయడానికి ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పీట వేసి అత్యధిక నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మనందరం ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు భారీ జన సమీకరణ చేసి నియోజకవర్గంలో మన బలంఏంటో చూపించాలని అన్నారు. ఇంకా 4రోజుల సమయం మాత్రమే ఉందని కావున ఏ గ్రామంలోని నాయకులు ఆ గ్రామంలో మహిళలు, రైతులను పెద్ద సంఖ్యలో తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సభ మన నియోజకవర్గదిశను మార్చే సభ అని కావున ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందు ఉండి నడవాలని, మనందరం కలిసి 16న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ కరుణాకర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలు ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ లు అన్నం బ్రహ్మారెడ్డి, బిక్షపతి, గుజ్జరి రాజు, మాజీ మనోజ్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, మాజీ సర్పంచ్, నర్సింగం,మార్కెట్ డైరెక్టర్లు ఇల్లందుల బాబు, సురేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు తాటికేల్ రాజేందర్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో సాగు సంక్షోభం

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో సాగునీరు అందక ఎండిపోతున్న పంటపొలాలు





**మార్చి 11(తరంగాలు):** సమస్యల చక్రబంధంలో చిక్కుకుని రైతు విలవిలలాడుతున్నాడు. ఎన్నికల్లో రైతు భరోసా పేరిట హామీలతో ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ. అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా రైతులను విస్మరిస్తున్నది.పంట సాగుకు నీరందక కాంగ్రెస్ అసమర్థ పాలన కారణంగా పంటలు ఎండుతున్నాయి. ఎండిన పంటపొలాలను పశువుల మేతకు వదిలి పెట్టి, పంట సాగుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు దీనంగా చూస్తున్నారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఎండిన పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు, సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు సాగు నీరందక రైతులు ఆగమవుతున్నారని, పొలాలు ఎండుతున్న కాంగ్రెస్ సర్కారుకు, స్థానిక ఎమ్మెల్యే గారికి పట్టదా? అని.. ఎండిన వరి చేలకు ప్రభుత్వ ఎకరాకు రూ.25వేల నష్టపరిహారాన్ని అందజేసి అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## స్వర్గస్తులైన ఆది నారాయణ పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించిన తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్



**ఆలేరు ఆర్సీ, మార్చి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో నివసిస్తున్న నిరుపేద గీత కార్మికుడు రాగటి నర్సయ్య కుమారుడు రాగటి ఆది నారాయణ డ్రైవర్ గా హైదరాబాద్ లో జీవనం సాగిస్తుండగా అనారోగ్యంతో రాత్రి స్వర్గస్తులు కావడంతో విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ మృతుని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి తాజామాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ 5000 రూపాయలు అందచేసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం , పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, జెన్నాయికోడే యుగేందర్, నోముల యాదగిరి, యెలగందుల సైదులు,రంగ శ్రీనివాస్, మేకపోతుల కొమురయ్య, ఎలాగందుల శ్రీను, దిగోజు నర్సింహా చారి,ఎండీ జహంగీర్, ఉగ్గే నరేష్, ఎండీ మునీర్,దిగోజు శ్రీనివాస్ చారి, రాగటి సత్యనారాయణ, చెరుకు వెంకటేశ్వర్లు,గడ్డం వెంకటేష్ గౌడ్,గట్టు జ్ఞానేశ్వర్, రాగటి వెంకటేష్, బద్దుల మైసయ్య కొల్లోజు సంతోష్, చెరుకు వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, గుండెగాని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికులకు, ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 11 (తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా 12769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 60 వేల మంది కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు అన్నిటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రతి నెల ఒకటో తారీఖున వేతనాలు ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని రేవంత్ రెడ్డి గవర్నమెంట్ ని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(టి యు సి ఐ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాదులోని మార్క్స్ భవన్లో నిన్న జరిగింది.యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కె.సూర్యం హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తూ కొవ్వొత్తిలా కరిగిపోతున్న సిబ్బంది సమస్యలు పట్టవా అని అన్నారు. గ్రీన్ ఛానల్ పేరుతో సిబ్బంది వివరాలన్నీ తీసుకొని నాలుగు నెలలు గడిచిన నేటికీ వారి వేతనాలు అందడం లేదని అన్నారు. పేద దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన కార్మికులు నాలుగు నెలలు జీతాలు లేకుండా ఏమి తిని బతకాలని ఆయన ప్రశ్నించారు. పంచాయతీ కార్మికులు చేసిన శ్రమకు అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు వస్తున్న అందుకు కారకులైన కార్మికుల కడుపులు కాలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మిక వర్గ పోరాటాలతో ప్రశ్నించాలని అన్నారు. రేపు ప్రవేశ పెట్టనున్న తెలంగాణ వార్షిక బడ్జెట్లో గ్రామపంచాయతీలకు అధికంగా నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కారానికి పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ల అమలు వల్ల ఉన్న అన్ని రకాల హక్కులను కోల్పోతున్నారని, ఇది కార్మిక వర్గంపై మోడీ సర్కార్ చేసిన అతి పెద్ద కుట్ర అని అభివర్ణించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాల అమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మార్చి 12 నుంచి 17 వరకు మండల కేంద్రాలలో భిక్షాటన చేయనున్నామని, మార్చి 18న కలెక్టరేట్ల ముందు ధర్నాలు,కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా పలు కార్మిక వర్గ సమస్యలపై సమావేశంలో అనేక తీర్మానాలు చేయడం జరిగింది. ఇంకా ఈ సమావేశం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటి, ఏ నరసింహ,రాందాసు, ఏదుట్ల కురుమయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాడియా బీకు, గట్టమ్మ చందు రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ముమ్మురంగా ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ





**-అర్హులైన ప్రతి ఒక్కరూ 25% సబ్సిడీ వినియోగించుకుని లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి..**

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 11 (తరంగాలు)**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన లే అవుట్లా క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్ పథకం 25% సబ్సిడీ, జిల్లాలో వేగంగా కొనసాగుతుందని, ఇంకా అర్హులైన లబ్ధిదారులు వెంటనే వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మంగళవారం తెలిపారు,జిల్లాలోని మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ పరిధిలలో ఎల్ ఆర్ ఎస్, ఫీజు చెల్లించిన లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీని మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, నోముల రవీందర్, అందజేశారు,తొర్రూరు, డోర్నకల్, గ్రామపంచాయతీ పరిధి లలో ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి లబ్ధిదారులు ప్రోసిడింగ్ కాపీలను పొందుతున్నారు, మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, డోర్నకల్ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్, వివిధ అభివృద్ధి పనులు, కేజీవిభి పాఠశాల ను తనిఖీ చేశారు, జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, అన్ని వసతి గృహాలలో క్రమం తప్పకుండా మెనూ ప్రకారం డైట్ను అందించాలని, సూచించారు, ఇప్పటికే ఎల్ఆర్ఎస్ కట్టిన వారికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ల ద్వారా సమాచారం అందించి ఈ యొక్క పథకం వినియోగించుకోవడానికి తెలియపరచడం జరుగుతుందని తెలిపారు, క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోవాలని సూచించారు,

# సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందాలి

**-ప్రభుత్వ ఆశయాలకై కృషి చేద్దాం .**

**-అధికారుల సన్నహాక సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్.**

**-రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది రైతు సమస్యల పట్ల నిర్లక్ష్యం వాయిస్తే అధికారులపై చర్యలు తప్పవు.**

**-ప్రజలు - రైతులు అధైర్య పడవద్దు**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 11 (తరంగాలు)**

నిన్న మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయుటకై ముందస్తుగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అన్ని శాఖల అధికారులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్య మురళి నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లుగా తమ రాజకీయాల లబ్ధి కోసం ప్రజలను మభ్యపెడుతూ తాగునీరు, సాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకుండా కాలం గడిపారని ఎమ్మెల్యే డా.మురళి నాయక్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్న ఇందిరమ్మ రాజ్యాంకై ప్రతి ఒక్క అధికారి పేద ప్రజలకు సేవ చేసేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని. వేసవికాలం ప్రారంభమైంది కనుక రైతులకు సాగునీరు, తాగునీరు



సమస్యలు ఏర్పడకుండా అన్ని శాఖల అధికారులు చూడాలన్నారు సమస్యలు వచ్చినా వెంటనే స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఇప్పటివరకు పేద ప్రజల కోసం ఉచిత విద్యుత్ సరఫరా గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల విద్యుత్తును దీంతో పాటు ఉచిత బస్సు ,రైతు ఆత్మీయ భరోసా ,రైతు భరోసా ,ఇందిరా మహిళా శక్తి ,ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల రూపాయలు పెంచి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా ఉంటుందంటే అది రేవంత్ సర్కార్ అని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రతి ఒక్క అధికారి వేసవికాలం దృష్ట్యా ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా వాగులు ,చెరువుల ,కుంటలు నీటితో నిండి ఉండేలా చివరి ఆయకట్టు చివరి ఎకరాకు నీరు అందేలా ఉండాలంటే అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి దయచేసి ఈ ఒక్కటే చెప్తున్నా అధికారులారా మీరు రైతు సమస్య ఎక్కడ ఉంటే మీరు అక్కడ ఉండాలి రైతు సమస్యను ఎవరైనా పెడచెవిన పెడితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్న.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ వస్తున్నాం

**-యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



**వర్ధన్నపేట,11మార్చి,తరంగాలు:**
ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. వర్దన్నపేట మండలంలోని (బొక్కల గూడెం) వెంకట్రావు పల్లె గ్రామంలో ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవికి యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం కృతజ్ఞతలు తెలిపారు.(బొక్కల గూడెం) వెంకట్రావు పల్లె గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టులో ఎంపిక చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే గ్రామంలో మొదటి దశలో ఒక కోటి 25 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో 7 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల రూపాయలు 6,500 కోట్ల చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైన నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు,పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్,రైతు భరోసా,రైతు రుణమాఫీతోపాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.ఈ వారం చివరిలోగా మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తారని ఎవరు ఆధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు .రైతులకు రైతు భరోసా, రుణమాఫీ అమలు చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలకు సిద్ధపడ్డారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని కారు కూతలు కూసిన కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరేదిలేదన్నారు..

# స్త్రీ గౌరవింపబడే చోటే అభివృద్ధి సాధ్యం

**దేశాభివృద్ధికి మహిళా సాధికారత ఎంతో అవసరం**

**టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**





**వరంగల్, 11మార్చి, తరంగాలు:**
సమాజంలో స్త్రీ ఎక్కడ గౌరవింపబడుతుందో అక్కడ అభివృద్ధి ఉంటుందని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు.వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని మహిళా ఉద్యోగస్తులకు శాలువాలతో సన్మానించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో మాతో సమానంగా పోటీపడుతూ ఉండడం నిజంగా గర్వించదగ్గ విషయమన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.బ్యాంకు ఉద్యోగస్తులుగా మీరు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.ఇటు బ్యాంక్ ఉద్యోగస్థులుగా మీ సేవలు అందిస్తూ,అటు కుటుంబానికి ఆర్థికంగా తోడుగా ఉంటున్నారని,ఇకపై కూడా ఇదే స్ఫూర్తి ఆత్మ విశ్వాసం తో ముందు వెళ్ళాలి ఎన్నో శిఖరాలను అధిరోహించాలని కోర్కుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ వజీర్ సుల్తాన్,జిఎం ఉషా, ఏజిఎం లు గొట్టం స్రవంతి,మధు,రాజు,కృష్ణ మోహన్, ఓఎస్డీ విజయ కుమారి,యూనియన్ అధ్యక్షురాలు రజిత,బ్యాంక్ మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సరం అసంపూర్తిగా ఉన్న ప్రశ్నలకు పూర్తి మార్కులు కలపాలి

**నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం**



**ఆలేరు ఆర్సీ, మార్చి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం కురుమ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీషు మీడియం పరీక్ష పత్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రశ్నలకు పూర్తి మార్కులు విద్యార్థులకి కలపాలి అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రత్యేక అధికారులతో మండల ప్రజా పరిష్కత్ ప్రత్యేక సమావేశం





**ఆలేరు ఆర్సీ, మార్చి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల ప్రత్యేక అధికారి ఎం రాజారాం అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చెయనైనది.ఇట్టి సమావేశంలో ప్రజాప్రతినిధుల పదవి కాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలనలో ఈ సమావేశంలో వాడివేడి లేకుండా చప్పగా సాగింది.ఈ సమావేశంలో ఎంపిడిఓ జె రాములు నాయక్, మండల పరిషత్ సూపరింటెండెంట్, ఇన్చార్జి ఎంపిఓ ఎ లోకేశ్వర్ రెడ్డి, ఎఈ పి ఆర్,ఆర్ డబ్ల్యుఎస్ ఎఈ,ఎంఇఓ మహదేవరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

## పరిశ్రమల సబ్సిడీ బకాయిలు విడుదలకు రాష్ట్రాలకు కేంద్రం సహాయం చేయాలి

**-డాక్టర్ మామిడి సుదర్శన్**




**ఆలేరు ఆర్సీ, మార్చి 11(తరంగాలు):** రాష్ట్ర విడిపోయిన తర్వాత తెలుగు రాష్ట్రాలు అధికంగా చితికిపోయాయని ఈ పరిస్థితులలో సబ్సిడీ పారిశ్రామిక సబ్సిడీ విడుదల చేయలేకపోతున్నాయని దీనివల్ల వేలాది మంది ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు బ్యాంకు రుణాలు తీర్చలేక తమ పరిశ్రమలను మూసివేసుకునే పరిస్థితి తలెత్తిందని కేంద్రం వెంటనే జోక్యం చేసుకోని ఉదారంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వ సబ్ ప్లాన్ ఫంక్షన్ నుండి నిధుల నుండి తెలుగు రాష్ట్రాల బకాయి ఉన్నారు. 1500 కోట్లు ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల సబ్సిడీలను విడుదల చేసి ఆదుకోవాలని డాక్టర్ మామిడి సుదర్శన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ నగరంలో నోవాటెల్ హోటల్ లో కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ సెక్రటేరియట్ కోఆర్డినేషన్ కార్యదర్శి వందనా గుర్నాన ఐఏఎస్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ సుదర్శన ఈ విధంగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేసి తమను ఆదుకోవాలని సుదర్శన్ కోరారు. నేషనల్ ఎస్సీ ఎస్టీ హబ్ ద్వారా ఇస్తున్న రు.25 లక్షల సబ్సిడీని రు.50 లక్షలు వరకు పెంచాలని సుదర్శన్ కిందటిసారి ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ డెవలపర్స్ మరియు అసోసియేషన్స్ ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధి చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకం పెట్టాలని ఈ పథకం ద్వారా రు. 25 కోట్ల వరకు గ్రాంట్ ఇవ్వాలని దాని వల్ల ఎస్సీ ఎస్టీ అసోసియేషన్లు దేశవ్యాప్తంగా ఇండస్ట్రియల్ పార్కులు పెట్టి తమ వారిని అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని సుదర్శన్ కోరారు.

## రఘునాథపురంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, మార్చి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్.ఆర్.ఇ.జి.యస్. నిధులలో నుండి 15 లక్షల సిసి రోడ్ల పనులను ప్రారంభంచిన మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల తరపున ప్రభుత్వా విప్ బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో పెద్ద గ్రామపంచాయతీ కావున అధిక మొత్తంలో సి సి రోడ్ల సైడ్ డ్రైన్ల మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్ తాజామాజీ ఎంపీటీసి బుడిగే రేణుక పెంటయ్య, తాజామాజీ సర్పంచ్ గడిపెల్లి శ్రావణ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రటరీ బల్ల యాదేష్ ,గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు కటకం ప్రశాంత్, రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్, డొంకేన భాస్కర్, చల్లురి చిన్నపోచయ్య, కటకం గణేష్, కలకుంట్ల సంపత్, బత్తెమ్ బాలరాజు, కొన్నే రామచంద్రం, తమ్మలి అశోక్, బత్తెమ్ అశోక్, తమ్మలి పెద్దిరాజు, కుడుదుల బాలనర్స్, వండే శ్రీను, గోళి కిరన్, ఆడెపు భాస్కర్, రఘునాథపురం గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## మృతుడు ఎమ్మె బాలకిషన్ కుటుంబానికి పూర్వవిద్యార్థుల ఆర్థిక సహాయం

**ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత(బాలుర)పాఠశాలలో 2001-2002 బ్యాచ్ సహచర విద్యార్థుల ఆర్థిక సహాయం**





**ఆలేరు ఆర్సీ, మార్చి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు పట్టణానికి చెందిన ఎమ్మె బాలకిషన్ తేదీ : 01/03/2025 రోజున గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. అతనికి భార్య మరియు ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. ఆలేరు జడ్పీబిహెచ్ఎస్ స్కూల్ 2001-2002 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు 68 మంది కలిసి తలా కొంచెం అమౌంట్ పోగుచేసి 61,600 రూపాయలను మంగళవారం రోజున పోస్ట్ ఆఫీస్ నందు అతని పాప ఎమ్మె శ్రీవల్లి పేరు మీద సుకన్య సమృద్ధి యోజన క్రింద అకౌంట్ లో జామ చేయడం జరిగింది.

# మహిళలు ప్రశ్నించే స్థాయికి ఎదగాలి






**-కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ కే ప్రతాప్ రెడ్డి**

**-స్పందన ఆశ్రమంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**హనుమకొండ,11మార్చి,తరంగాలు:** మహిళలు తమ ఆలోచనలను ఆచరణలో పెట్టి ప్రశ్నించే స్థాయికి ఎదగాలని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ కే ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆద్వర్యంలో నేషనల్ వైస్ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హన్మకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ సమీపంలోని స్పందన మానసిక దివ్యాంగుల, భధిరుల ఆశ్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే.ప్రతాప్ రెడ్డి,గౌరవ అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు కే అనితా రెడ్డి పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం స్పందన లో పని చేసే ప్రిన్సిపాల్ సుచరిత,టీచర్స్ వసుధ,హరిత,కేయూ కంప్యూటర్ సైన్స్ హెడ్ బి.రమ,ఏ.ఎస్.ఎమ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుకుమారి లను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారి సేవలను గుర్తించి ఉమెన్ ఎక్సిలెన్సి సర్టిఫికేట్ అందజేసి శాలువా కప్పి ఘనంగా అతిధులు సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి కేయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక ఎదుగుదల సమాజ,కుటుంబ సహకారం లభించిన నాడే మహిళా దినోత్సవాలకు సార్థకత చేకూరుతుందని అదే నిజమైన మహిళా సాధికారత అన్నారు. సాధారణ విద్యార్థులకు భోదించడం కంటే కూడా మానసిక దివ్యాంగులకు బోధించటం చాలా గొప్ప విషయమని ఎంతో ఓర్పు,నేర్పు,ప్రేమ, సహనం ఉంటేనే అది సాద్యపడుతుందని అలా బోధించే ఉపాధ్యాయ వృత్తిని గౌరవవించి సన్మానించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఇది నిజమైన మహిళా దినోత్సవం,నిజమైన గుర్తింపు అన్నారు,.స్త్రీ లేనిది సృష్టి లేదని,అన్ని రంగాలలో వారు ముందుంటున్నారని అన్నారు.డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సేవా కార్యక్రమాలలో చాలా ముందుంటుందని,విభిన్న ప్రత్యేక సేవలు అందించే వారి గుర్తించి ఈ కార్యక్రమం కల్మషం ఎరుగని పిల్లల మధ్య జరుపడం సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అని వారిని ప్రేమతో చూసుకుని బోధించే వారిని సన్మానించడం మనకు గౌరవ ప్రధం అన్నారు.మహిళాభివృద్ధిలోనే దేశ ప్రగతి దాగి ఉందని,మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏది లేదని అన్నారు.అనంతరం పిల్లలు డాన్సులు చేసి పాటలు పాడారు.పిల్లలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పుల్లూరి సుధాకర్,సురేష్ లాల్, నవీన్,సుదర్శన్,రమ,సుకుమారి,చిర్ర రాజు, సుచరిత,వసుధ,హరిత,తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో పెరిగిపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలు

**అండగా నిలుస్తున్న పోలీసులు**

**మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట మార్చి 11 తరంగాలు:** అచ్చంపేట నియోజకవర్గం లో రోజురోజుకు అధికార పార్టీ నాయకుల అరాచకాలు పెరిగిపోతున్నాయని దానికి పోలీసులు అండగా నిలుస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు మంగళవారం పత్రికకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో గత 15 నెలలుగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలు కబ్జాలు దాడుల పైన అధికారులు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు మరింతగా వారి అరాచకాలు ఆగడాలు పెరిగిపోతున్నాయని అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు అండగా స్థానిక సీఐ నిలవడంతో పదేపనిగా రెచ్చిపోతున్న నాయకులు నర్సంపేటలో పోలీసుల తీరు పైన గతంలో వరంగల్ పోలీస్ కమిషనర్ కు లేఖలు రాసినా మీడియా సమావేశాలు పెట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి మార్పు లేదని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్థలాల పైన కన్నేసి సామాన్యులను కాంగ్రెస్ నాయకులు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. పోలీసులు రెవెన్యూ మరియు మున్సిపాలిటీ యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు పూర్తిగా అనుకూలంగా వ్యవహరించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నట్లు తెలిపారు. బి ఆర్ ఎస్ హయాంలో గత పది సంవత్సరాలుగా అభివృద్ధి సంక్షేమం శాంతికి నిలయంగా ఉన్న నర్సంపేట నేడు అశాంతి అల్లర్లు అరాచకం వైపు నడవడం దురదృష్టకరమని మీడియా మరియు ప్రతిపక్షాలు నర్సంపేటలో జరుగుతున్న పరిణామాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నప్పటికీ పరిష్కరించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న పరిణామాల పైన నమోదవుతున్న కేసుల పైన నూతనంగా వచ్చిన పోలీస్ కమిషనర్ డిసిపి మరియు కలెక్టర్ లు ప్రత్యేకంగా సమీక్ష జరపాలని ఈ సందర్భంగా పెద్ది డిమాండ్ చేశారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ







**పర్వతగిరి,11మార్చి,తరంగాలు:** పలు కారణాల వల్ల మృతి చెందిన మృతుల కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. మంగళవారం పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన కొంకపాక మాజీ ఎంపిటిసి కరిమళ్ళ మోహన్ రావు అల్లుడు దుగ్యాల నవీన్ కుమార్ అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఎమ్మెల్యే నాగరాజు హనుమకొండ స్నేహ నగర్ లోని మృతుడి నివాసానికి చేరుకొని భౌతిక దేహానికి పూలమాల వేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అదేవిదంగా మండలంలోని రోళ్లకల్లు తండాకు చెందిన బానోతు సువాలి సోమవారం గుండెపోటుతో మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుగ్యాల వసంతరావు సోమవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, నాయకులు శ్రీరాం, ముదురుకోళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పొందిన రైతులకు వెంటనే కొత్త పంట రుణాలు ఇవ్వాలి

**-గడువులోగా నిర్దేశించిన టార్గెట్స్ పూర్తి చేయాలి**

**-డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో టెస్కాబ్ చైర్మన్ మార్నేని సమీక్ష**





**హనుమకొండ,11మార్చి,తరంగాలు:** రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరితగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సూచించారు.వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రుణమాఫీకి అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లుగ ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వ అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువులోగా సాధించాలని,ప్రతి నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓని ఆదేశించారు.సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు.ఐఆర్ఏసి నామ్స్ కి లోబడి 31.03.2025 సంవత్సరానికి గాను నిరార్ధక ఋణాలుగా వర్గీకరించబడిన మొండీ బకాయిలను 2 శాతానికి మించకుండా రికవరీ చేయాలని మేనేజర్లను ఆదేశించారు.ఎన్పీఏ 2 శాతానికి లోబడి టర్నోవర్ 2500 కోట్లకు చేరుకునేలా ప్రయత్నం చేయాలని అన్నారు.తదుపరి జరగబోయే నాబార్డ్ వారి సమీక్షలో కూడా మన బ్యాంక్ ఏ ర్యాంకు అవార్డుగా పొందడానికి అందరూ ఆర్బీఐ,నాబార్డ్ వారి ఆదేశాలను పాటిస్తూ బ్యాంక్ అబివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్,జీఎం ఉషా, డీజీఎం అశోక్,ఏజిఎంలు మధు,గొట్టం స్రవంతి,బోడ రాజు,గంప స్రవంతి,కృష్ణ మోహన్,డిఆర్ ఓఎస్డీ విజయ కుమారి,వివిధ శాఖల

# రైతులు ఆందోళన చెందొద్దు





**-పర్వతగిరి రిజర్వాయర్ ద్వారా పంటకు సాగునీరు అందేలా కృషి చేస్తా**

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**పర్వతగిరి,11మార్చి,తరంగాలు:** పర్వతగిరి రిజర్వాయర్ ఆయకట్టు రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు.మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలోని 0.2 పర్వతగిరి రిజర్వాయర్ క్రింద ఉన్న ఆయకట్టు రైతులు తమ పంట పొలాలకు నీళ్లు అందడం లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రిజర్వాయర్ సందర్శించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులు వేసిన పంట పొలాలకు నీళ్ళు అందించలేక జాప్యం చేయడంతో ఇరిగేషన్ అధికారులను మందలించి సంబంధిత ఉన్నతాధికారులతో,జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా నీళ్లు అందించేలా కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి రైతులు ఎవరు ఆందోళన చెందువద్దని,త్వరలోనే 0.2 టిఎంసిలో పర్వతగిరి రిజర్వాయర్ ద్వారా నీళ్ళు అందించే విధంగా సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఈఎంసి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,మండల,గ్రామ స్థాయి నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పై 25 శాతం రిబేటు ప్రకటించడం ప్రజలకు గొప్ప అవకాశం






**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ఆర్సి,మార్చి 11,తరంగాలు:** రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు ఈ నెల 31 లోగా ఎల్ఆర్ఎస్ ను చెల్లించిన వారికి 25శాతం రిబేటు ఇస్తున్న విషయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ పై లైసెన్స్ టెక్నికల్ ప్లానర్లు, లే ఔట్ ఓనర్లు, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ రైటర్లతో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పై 25 శాతం రిబేటు ప్రకటించడం ప్రజలకు గొప్ప అవకాశం అని,ఇది తిరిగి రాదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు స్పష్టం చేయాలని చెప్పారు. ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వెంటనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. ఎల్ ఆర్ ఎస్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని, ఫ్లెక్సీ




బ్యానర్లు, ప్రకటన ఇవ్వాలని ఆమె సూచించారు. గతంలో నల్గొండ జిల్లాలో ఎల్ఆర్ఎస్ పెద్ద ఎత్తున చేయడం జరిగిందని, ఇప్పుడు కూడా ఎల్ ఆర్ ఏస్ నిర్దేశించిన సమయంలో గా విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకొని పారదర్శకంగా శాస్త్రయుక్తంగా చేపట్టాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముజాబ్ అహ్మద్,తదితరులు ఉన్నారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అందజేత




**గోపాల్ పేట్ ,మార్చి 11,తరంగాలు :** మానవ జీవనంలో సెల్ ఫోను ఒక భాగమైన తరుణంలో పలు కారణాల వల్ల పోగొట్టుకున్న తమ సెల్ ఫోన్ల ను సిఈఐఆర్ పోర్టల్ లో వెంటనే ఫిర్యాదు చేస్తే రికవరీ చేసి బాధితులకు అందజేస్తామని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన రమేష్, రాము అనే ఇద్దరు వ్యక్తులు 20,000 విలువ గల రెడ్ మీ, వన్ ప్లస్ సెల్ ఫోన్ లను గత కొన్ని నెలల క్రితం పోగొట్టుకొని గోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఆ ఫోన్లను సిఈఐఅర్ అనే సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోలీసులు సెల్ ఫోన్ల ను గుర్తించారు. మంగళవారం బాధితులకు సెల్ ఫోన్ లను అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులకు బోజనాలు ఏర్పాటు చేసిన...

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ,మార్చి 11,తరంగాలు :** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయం నందు మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు గ్రంథాలయంలో ఉద్యోగాల కోసం చదువుకుంటున్న యువకులు, విద్యార్థులు వేసవి కాలంలో దూర ప్రాంతాల గ్రామాల నుంచి వచ్చి మధ్యాహ్న సమయంలో భోజనానికి ఇబ్బంది పడకూడదు అని, వారి చదువుకు ఆటంకం కలగకూడదు అనే ఉద్దేశంతో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని కోరడంతో లయన్స్ క్లబ్ వారు కోరగా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సంధర్బంగా లైబ్రెరీలో చదువుకుంటున్న విద్యార్థులు బోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు గ్రంథాలయంలో విద్యార్థులకు ఈ వేసవి కాలం పూర్తయ్యే వరకు మూడు నెలలు భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. ధానికి దాతలు ఎవరైన ముందుకు వచ్చి వారి సహాయ సహకారాలు అందజేయాలని అన్నారు. ఈ విధంగా ఏర్పాటు చేసినందుకు విద్యార్థులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## అల్లికోల్ తండాలో పాడైన ట్రాన్స్ఫార్మర్ పట్టించుకోని అధికారులు..





**శంషాబాద్,మార్చి 11,తరంగాలు :** శంషాబాద్ మండల పరిధిలోని అల్లికోల్ తండా గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ గత నాలుగు సంవత్సరముల నుండి లో వోల్టేజ్ తో తండలోని బోరు మోటర్ కాలిపోతున్నాయని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామ రైతు హేమ్ల నాయక్ ఆరోపించారు. మంగళవారం హేమ్లా నాయక్ మాట్లాడుతూ. తండలోని ట్రాన్స్ఫార్మర్ తక్కువ వోల్టేజ్ తో ఉన్న ట్రాన్స్ఫార్మర్ను మార్చాలని గత నాలుగు సంవత్సరాల నుండి విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి కొత్త ట్రాన్స్ఫార్మర్ను మార్చి అల్లికలు తండా రైతులను ఆదుకోవాలని. అన్నారు. ఎండాకాలం రావడంతో ట్రాన్స్ఫార్మర్ తో పాటు బోరు మోటారు లు కాలిపోయే ప్రమాదం ఉందని అన్నారు. అధికారులు స్పందించకపోతే సబ్ స్టేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## సీఎం సహాయనిధి
# పేదలకు గొప్పవరం

**నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ ,మార్చి 11,తరంగాలు :** నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి 2వ డివిజన్ ప్రగతి నగర్ ప్రెసిడెంట్ సురగణి వీరబాబు పెద్దనాన్న వీరాస్వామి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 4,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు ) సీఎంఆర్ఎఫ్ - ఎల్ ఒ సి మంజూరి పత్రాలను వీరబాబు కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ 1వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు , ప్రశాంత్ రెడ్డి, షఫీ, సురేందర్, శివ కుమార్, మల్లేష్, మొహ్మద్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం

**కూన శ్రీశైలం గౌడ్**





**కుత్బుల్లాపూర్ మార్చి 11,తరంగాలు :** షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు..నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర లాండ్ మార్క్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం పర్యటించిన నర్సారెడ్డి భూపతిరెడ్డి





**కుత్బుల్లాపూర్ మార్చి 11,తరంగాలు :** ,దుండిగల్ మున్సిపాలిటీ, బౌరంపేట్ లోని త్రిపుర లాండ్ మార్క్ కాలనీ వాసులు కాలనీలోని సమస్యల పరిష్కారం కోసం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని సంప్రదించగా నేడు దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఇరిగేషన్ అధికారులతో కలిసి కాలనీ లో పర్యటించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు బాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు నాగేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ,సభ్యులు ఆయిలయ్య గౌడ్,రంగారెడ్డి,తార,అనీల్,సిద్ధు బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి,ఓబిసి సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భరత్ గౌడ్,ఎస్సీ సెల్ ఛైర్మన్ చింతకింది సురేశ్,ప్రధాన కార్యదర్శి అర్కల విజయ్ గౌడ్,బండ్ల విజయ్ కుమార్,కృష్ణ రెడ్డి,మిద్దెల సీతారాం రెడ్డి, మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భానుప్రసాద్ కు అభినందనల వెల్లువ





**-వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని**



**వర్ధన్నపేట,11మార్చి, తరంగాలు:** యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్ కు అభినందనలు వెల్లువెత్తాయి. మంగళవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భానుప్రసాద్ స్వాతి వివాహ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలోని భానుప్రసాద్ నివాసానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు చేరుకొని దంపతులకు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి, మాజీ ఎంపీటీసీ సురారాపు నిరంజన్,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు విలసారపు వెంకట్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాంపెల్లి యాదగిరి, మక్సుధ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామాకల్లో మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్

**-ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టం తేవాలి**

**-ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు**

**-ప్రారంభమైన ఎమ్మార్పియస్, యం యస్ పీ దీక్షలు**



**ఆలేరు ఆర్సీ, మార్చి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ దీక్షలు. ఫిబ్రవరి 12 నుండి జరగిన శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని డిమాండ్. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన దళిత ఐక్య వేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య మాదిగ మాట్లాడుతూ "గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని ఆగస్టు 1 న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు . గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రూపొందించి ( రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ ఆక్ట్ ,2000) , ఆ చట్టంలో గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు వర్గీకరణ సూత్రం వర్తింపజేసేలా 4 వ నిబంధనను పొందుపరిచారు. దాని వల్ల ఆనాడు మాదిగ నిరుద్యోగులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఇప్పుడు ఆ చట్టాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టడం సాధ్యం కాదని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం తప్పని అన్నారు . గతంలో చంద్రబాబు చూపెట్టిన నిజాయితీని నేడు రేవంత్ రెడ్డి చూపెట్టితే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. 2004 కు ముందు వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు రాగా సుప్రీం కోర్టు 2004లో వర్గీకరణ రద్దు చేసిందనే కారణంతో ఆ నోటిఫికేషన్లలో వర్గీకరణను వర్తింపజేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని అన్నారు. వర్గీకరణ వ్యతిరేక తీర్పును వేగంగా అమలు చేశారు. వర్గీకరణ అనుకూల తీర్పును అమలు చేయడానికి మాత్రం కొర్రీలు పెడుతున్నారని అన్నారు. అప్పుడు కాంగ్రెసే, ఇప్పుడు కాంగ్రెసే అధికారంలో ఉందని అన్నారు. ఎస్సీ ఉద్యోగాలను మాలలకు దోచిపెట్టడమే కాంగ్రెస్ విధానమని అన్నారు .ఒకవైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెప్తూనే మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే అని అన్నారు. గ్రూప్ -1,2,3,హెచ్ డబ్ల్యూ ఓ, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. మాదిగలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు కొనసాగుతున్నాయని ,తరువాత శాంతియుతంగా ధర్నాలు , రాస్తారోకోలు, ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయల ముట్టడిలు చేపడతామని అన్నారు. ఈ దీక్షల్లో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,యం యస్ పీ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ,బొట్ల దేవదాస్ మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా కార్యదర్శి నల్ల స్వామి మాదిగ, మైలారం జంగయ్య మాదిగ,భట్టు మహేందర్ మాదిగ, యం యస్ ఎఫ్ నాయకులు గంధమల్ల మధు మాదిగలతో పాటు పలువురు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పూట్కూరి అశోక్ గౌడ్, బీ ఆర్ యస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల భిక్షపతి,బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బాలరాజు, బీ ఆర్ యస్ పట్టణ నాయకులు సుర్పంగా సుభాష్,బహుజన నాయకులు గంధమల్ల అశోక్, గంధమల్ల జహంగీర్, అల్లంపల్లి వెంకటేశ్వర్లు, విద్యావేత్త కడియం శ్రీనివాస్ బైండ్ల, బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు బుగ్గ దేవేందర్ , యల్ ఎచ్ పియస్ నాయకులు సంతోష్ నాయక్ లు తమ సంఘీభావాన్ని తెలిపారు.

# యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా వివక్ష చూపుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

**ఆలేరు ఆర్సీ, మార్చి 11(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ యాదగిరి క్షేత్రాన్ని మహా అద్భుతంగా తీర్చిదిద్ది సంపద సృష్టిస్తే కాంగ్రెస్ దొంగలు, రియల్ ఎస్టేట్ వ్యాపారి సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ సంపదను దోచుకుంటున్నారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఒక్క రూపాయి కూడ కేటాయించకుండా వివక్ష చూపుతున్నాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక యాదగిరి క్షేత్రానికి నాలుగు సార్లు వచ్చాడు. కానీ ఇక్కడ అభివృద్ధిలో భాగంగా పెండింగ్‌లో ఉన్న 10శాతం పనులను 15 నెలల కాలంలో పూర్తి చేయలేదు.ఇక్కడ అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట ఆలయ ట్రస్టు బోర్డును ఏర్పాటు చేసి వైటీడీఏ ఆధ్వర్యంలో ఉన్న భూములను, ఆలయ సంపదను దోచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాడు.యాదగిరిగుట్ట ఆలయంలో అవినీతి, అక్రమాలు చేసేందుకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యత్నిస్తున్నాడు. యాదగిరిగుట్ట ఆలయాన్ని రూ.1200 కోట్లతో కేసీఆర్ మహా అద్భుతంగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రపంచ దేశాలను ఆకర్షించేలా కృషి చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దేవుడి ఆదాయాన్ని కొల్లగొట్టాలని చూస్తుంది. ఇందులో భాగమే ఆలయ ఈవో భాస్కర్‌రావును నియమించింది.సీఎం రేవంత్‌రెడ్డి,



మంత్రులు ఆలయానికి వచ్చి దద్ద్యోజనం, లడ్డూ, పులిహోర తిని వెళ్తున్నారు. కానీ ఆలయ అభివృద్ధి గురించి మాట్లాడటం లేదు.ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా వాడుకుంటున్నాడు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఎంతో మంది యువకులకు ఉపాధి చూపెట్టి, కాంట్రాక్టు ఉద్యోగాలు కల్పిస్తే బీర్ల ఐలయ్య బీఆర్ఎస్ హయంలో పనిలోకి వచ్చిన యువకులను తొలగించాలని ఈవోకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగానే 12 మందికి పైగా యువకులను ఉద్యోగాల్లో నుంచి తొలగించారు.ఆలయ అభివృద్ధిపై మాట్లాడే అర్హత కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకులకు లేదు.ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఈవోను అడిగేందుకు వెళ్తె కనీసం మర్యాద లేకుండా వ్యవహారించాడు. దానికి బీర్ల ఐలయ్య చెంచాలు వత్తాసు పలుకుతున్నారు.యాదగిరి కొండపై రాజకీయ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టవద్దని కానుగు బాలరాజు ప్రతివత మాటలు మాట్లాడటం కాదు. నీకు తెలివిలేదా కానుగు బాలరాజు మీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడలేదా.భక్తుల మనోభావాలను దెబ్బతీసింది గొంగిడి మహేందర్‌రెడ్డి కాదు. సీఎం రేవంత్‌రెడ్డి. కల్యాణం రోజు పట్టు వస్త్రాలు తీసుకురాకుండా శ్రీలక్ష్మీనరసింహస్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీశాడు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని అక్రమంగా సంపాధించిన ఎరుకల హేమేందర్ కూడ మాట్లాడటం సిగ్గు చేటు.కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపించిన పట్టు వస్త్రాలను బీర్ల శంకర్, ఈరసరపు యాదగిరిలు వేధికపైకి వెళ్లి ఇస్తారా. విషయ పరిజ్ఞానం లేనిది కాంగ్రెస్ నాయకులకు, విప్ బీర్ల ఐలయ్యకు.అరే కాంగ్రెస్ నాయకుల్లారా బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రభుత్వ ఖాజానాతో ఆలయాన్ని కట్టించాడు. ప్రజల డబ్బులతో కట్టించలేదు. ఇప్పుడు సిగ్గులేని కాంగ్రెస్ నాయకులు ఆ గుడిలో దర్జాగా తిరుగుతున్నాడు. ఇంకొ సారి కేసీఆర్, గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలను విమర్శిస్తే రోడ్లపై తిరగనివ్వం. తస్మత్ జాగ్రత్త.

# ఎంపీ రేణుకాను కలిసిన సింగరేణి నాయకులు

**-అభివృద్ధి నిధులకు వినతి**



**కారేపల్లి ,మార్చి 11,తరంగాలు :** రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరిని సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కలిశారు. మండలంలో పార్టీ పరిస్థితిని ఎంపీకి వివరించారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కని పెట్టుకొని ఉండి అధికారంలోకి రావటానికి కారకులైన కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. పార్టీ పదవులు, ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యత దక్కేలా చూడాలని కోరారు. మండలంలో వివిధ అభివృద్ధి పనులపై చర్చించి నిధులు మంజూరు చేయాలని ఎంపీ రేణుకాను వినతిలో కోరారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా చేయాలని దానికి ఎంపీ ల్యాడ్ నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈసందర్భంగా ఎంపీ రేణుకాను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు నాయకులు లావుడ్యా ఈర్యా, గుగులోత్ బిక్కులాల్, పులసం భద్రం, గుగులోత్ వీరన్న, హలావత్ రమేష్, వాంకతుడోత్ సక్రు, గుగులోత్ రమేష్, తేజావత్ ధనరాజ్, శ్రీనివాస్ లాకావత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను తప్పుదోవ పట్టిస్తే కఠిన చర్యలు తప్పవు





**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ఆర్సీ, మార్చి 11,తరంగాలు :** నల్గొండ జిల్లాలో ఆయా ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న పంటలకు సాగునీరు అందించేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని ,ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. రబిలో సాగులో ఉన్న పంటలకు సాగునీరు అందటం లేదని వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని, రైతులను తప్పుదోవ పట్టించి దుష్ప్రచారాలు చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఉదయ సముద్రం ప్రాజెక్టుల కింద ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాంటి నీటి కొరతలేదని ఆమె తెలిపారు.రబి పంటలకు సాగునీటి విడుదల నిర్వహణ పై సోమవారం రాష్ట్ర మంత్రులు, చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన నేపథ్యంలో మంగళవారం ఆమె మంత్రుల ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా ,పానగల్ సమీపంలో ఉన్న ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఇరిగేషన్, రెవిన్యూ వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు. ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో 1.5 టిఎంసిల నీటికీ గాను 0.86 టీఎంసీల నీటిని ఉదయ సముద్రం ద్వారా వదలడం జరుగుతున్నదని, ప్రస్తుతం ప్రాజెక్టు కింద ఉన్న 67,000 ఎకరాలకు ఈ నీరు సాగు బడికి వార బంది ప్రకారం పంట కోత వచ్చేవరకు ఇస్తామని తెలిపారు. అందువల్ల రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఉదయ సముద్రం డి-40 కింద ఉన్న 11 -ఎల్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ 11 ఎల్ కింద ఉన్న మామిడాల, సర్వారం, ఇందుగుల, గోరింకలపల్లి గ్రామాలన్నిటికీ వారబంది ద్వారా నీరు వస్తుందని, ఈ గ్రామాల తర్వాత కూడా సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేందుకుగాను రెవెన్యూ ,ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో సంయుక్తంగా ఉదయ సముద్రం ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు కింద నీటి కొరత గాని ,తేమ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, ఫిబ్రవరి నుండి ఎండలు తీవ్రమైన దృష్ట్యా కొంతవరకు నీరు తగ్గిన మాట వాస్తవమని ఆమె తెలిపారు. ఉదయ సముద్రం కు సాగునీటిని విడుదల చేసిన తర్వాత 30% భూగర్భ జలాలు పెరిగాయని అందువల్ల ఉదయ సముద్రం చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు. ఇరిగేషన్ ,పోలీస్ రెవిన్యూ, వ్యవసాయ అధికారులు అందరూ సాగునీటిని ఎప్పటికప్పుడు నియంత్రణ చేస్తున్నామని, ఏ ప్రాంతంలో ఎంత నీటిని ఇవ్వాలనే విషయంపై ప్రతి రోజు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులు ,ప్రజలు విషయంలో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.జిల్లాలోని అన్ని మండల వ్యవసాయ అధికారుల కార్యాలయాలలో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేశామని, వ్యవసాయానికి సంబంధించి సాగునీరు ,తాగునీటి విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే పిర్యాదులు సమర్పించవచ్చుని, తక్షణమే సంబంధిత శాఖల అధికారులు వీటిని పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నకిరేకల్ ,మునుగోడు, నల్గొండ నియోజకవర్గాలలోని కెనాల్స్ ద్వారా సాగు చేసే భూములకు ఎలాంటి సాగునీటి కొరతలేదని, 10 రోజుల్లో ఇక్కడ కోతలు కూడా పూర్తికానున్నాయని, అయితే దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాలలో సాగు చేస్తున్న వేరుశనగ పంటలు ఆలస్యంగా సాగు చేశారని, అక్కడ కూడా పంటలు ఎండిపోకుండా రైతులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉదయ సముద్రం ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

### బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో

# ఎమ్మార్వో గారికి వినతి పత్రం



**మార్చి 11,తరంగాలు :రాజన్న సిరిసిల్ల జిల్లా///** భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలంలో ఇసుక రీచ్లు బంద్ చేయడం వలన మండల గ్రామాల్లో ఇంటి నిర్మాణ పనులు మరియు సిసి వర్కులు సంబంధించినటువంటి ఇసుక పనులు ఆగిపోవడం వలన మండలంలో ఇసుక కొరతతో ఇబ్బందులు గురవుతున్నారు. ఇసుక రీచ్ లను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి టౌన్ అధ్యక్షుడు నంది నరేష్ బందరం లక్ష్మారెడ్డి బొమ్మాడి సామి కిరణ్ నాయక్ శ్రీనివాస్ రెడ్డి ఆంజనేయులు ప్రసాద్ రెడ్డి వంగల రాజు రవీందర్ నాయక్ నవీన్ నాయక్ పిట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# ఆన్లైన్ సేవలు-ఆన్లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన


**గోపాల్ పేట్ మార్చి 11,తరంగాలు :** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ట్రైని టాయిన్ పాఠశాలలో ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు - ఆన్లైన్ మోసాలపై ఆర్బిఐ అధికారి మణికంఠ



అజయ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల అందించే వివిధ రకాల సేవలను సౌకర్యాల లో ముఖ్యంగా మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్ నెట్ బ్యాంకింగ్, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సమయం వృధా కాకుండా ఏటీఎం, రూపే కార్డుల, గురించి వివరించాలన్నారు. దీని ద్వారా నగదు రహిత లావాదేవీలు, డిజిటల్ లావాదేవీలు, జరపాలన్నారు మోసపూరిత ఫోన్ కాల్స్ వస్తే నమ్మకూడదని విద్యార్థులకు సూచించారు ఒకవేళ మోసపూరిత ఫోన్ కాల్ చేస్తే డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930 నెంబర్ కి దరఖాస్తు చేయాలన్నారు సామాజిక భద్రత పథకాలైన పి పిఎంజెజెబివై, పీఎం ఎస్ బైఎం అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలియజేశారు. విద్యార్థులు తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లో తెలియని క్లిక్ చేయకూడదని అపరిచిత లింకులు కలిగి ఉన్న ఎస్ ఎం ఎస్,ఈమెయిల్స్ ని వెంటనే డిలీట్ చేయాలన్నారు క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ తో చెల్లింపులు జాగ్రత్తగా చేయాలన్నారు ఆన్లైన్లోనే ఆకులు స్కీముల పట్ల జాగ్రత్త వహించాలని, బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లిస్తే సిబిల్ స్కోర్ పడిపోకుండా చూసుకోవాలని వారి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ అధికారులు హర్షవర్ధన్, స్వామి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ సురేష్ రెడ్డి, మహిళలు, బ్యాంకు మిత్రలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తూర్పు ఏజెన్సీలో ఘనంగా ఆదివాసీల తోట పండుగలు.





**మారేడుమిల్లి, మార్చి 11,తరంగాలు :** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని తూర్పు ఏజెన్సీ మారేడుమిల్లి మండలం దెందులూరు సమీప కోతుల కట్టవ గ్రామం లో మంగళవారం వనదేవతలకు తోట పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసి జాగృతి అధ్యక్షులు కారం సీతారామన్న దొర( ఢిల్లీ బాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారామన్న దొర మాట్లాడుతూ మన్యం ప్రాంతాల్లో ఆచారాలు,సాంప్రదాయాలు మరవకుండా ఘనంగా నిర్వహించుకోవాలని, తరతరాల వారసత్వానికి ఈ పండుగలే నిదర్శనమని, ఈ సందర్భంగా కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) గుర్తు చేశారు.తమకు వచ్చే మొదటి పంటలను వనదేవతలకు సమర్పించి, ప్రకృతితో మమేకమైన ఆదివాసీలు అడవి తల్లికి పూజలు చేశారు. తమ వారసత్వాన్ని పరిరక్షించుకునేలా తోట పండుగలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలోతోట పండుగ నిర్వాహకులు నూనె అన్నవరం, నూనె వెంకటరెడ్డి , కత్తుల కుమార్ రెడ్డి, కత్తుల సుభాష్ చంద్రబోస్, బచ్చల గణేష్ రెడ్డి, ఒంటుకుల సన్యాసి రెడ్డి, కారం చిన్నబ్బాయి దొర, కొండపల్లి శివ, మాజీ సర్పంచ్ కత్తుల సుగ్గిరెడ్డి, వార్డ్ మెంబర్లు కాకూరు సత్తిరెడ్డి, భూమిరెడ్డి, గ్రామ పెద్దలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజినెస్

## షియోమీ నుంచి 15 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ..

### ఇవీ ఫీచర్లు.. స్పెషిఫికేషన్లు..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ తన షియోమీ 15 సిరీస్ ఫోన్లను మంగళవారం భారత్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. ఇందులో షియోమీ 15 , షియోమీ 15 అల్ట్రా ఫోన్లు ఉన్నాయి. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌పై నడుస్తాయి. లైకా బ్యాక్డ్ రేర్ కెమెరా మాడ్యూల్స్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32- మెగా పిక్సెల్ కెమెరాలు ఉంటాయి. ఈ ఫోన్లు హైపర్ ఓఎస్ 2.0 స్కిన్‌తో ఆండ్రాయిడ్ 15 పై పని చేస్తాయి. షియోమీ 15 అల్ట్రా ఫోన్‌ను గత ఫిబ్రవరిలో, షియోమీ 15 ప్రోతోపాటు షియోమీ 15 ఫోన్లను గత అక్టోబర్‌లో చైనా మార్కెట్‌లో ఆవిష్కరించింది.షియోమీ 15, షియోమీ 15 అల్ట్రా ధర ఇలా.. షియోమీ 15 అల్ట్రా ఫోన్ 16జీబీ ర్యామ్ విత్ 512జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.1,09,999 పలుకుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్ డెబిట్ లేదా క్రెడిట్ కార్డుపై ప్రీ-బుకింగ్స్ నమోదు చేసుకున్న వారికి ఫ్రీ ఫోటోగ్రఫీ కిట్ లెజెండ్ ఎడిషన్, రూ.10 వేలు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. షియోమీ 15 అల్ట్రా ఫోటోగ్రఫీ కిట్ లెజెండ్ ఎడిషన్‌లో యూఎస్బీ టైప్-సీ కెమెరా గ్రిప్, 2000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, డిటాచబుల్ షట్టర్ బటన్ ఉంటాయి. షియోమీ 15 ఫోన్ 12జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ. 64,999 లకు లభిస్తుంది. ఐసీఐసీఐ బ్యాంకు కార్డులపై ప్రీ-బుకింగ్ చేసుకున్న వారికి రూ.5,000 ఇన్‌స్టంట్ డిస్కౌంట్‌తోపాటు రూ.5,999 విలువైన ఫ్రీ షియోమీ కేర్ ప్లాన్ బెనిఫిట్లు లభిస్తాయి. రెండు ఫోన్లు కూడా ఈ నెల 19 నుంచి ఏప్రిల్ రెండో తేదీ వరకూ ప్రీ బుకింగ్ చేసుకోవచ్చు. ఈ నెల 11 నుంచి భారత్ మార్కెట్‌లో లభిస్తాయి. అమెజాన్, షియోమీ ఇండియా ఈ-స్టోర్, సెలెక్టెడ్ రిటైల్ స్టోర్లలో సేల్స్ ప్రారంభం అవుతాయి. షియోమీ 15 ఫోన్ బ్లాక్, గ్రీన్, వైట్ కలర్స్, షియోమీ 15 అల్ట్రా ఫోన్ సిల్వర్ క్రోమ్ కలర్ ఆప్షన్‌లో అందుబాటులో ఉంటుంది.

## త్వరలో భారత్‌లో ఎలాన్ మస్క్ శాటిలైట్ ఇంటర్నెట్.. స్పేస్‌ఎక్స్‌తో ఎయిర్‌టెల్ డీల్..!





స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్‌నెట్‌ను భారత్‌కు తీసుకువచ్చేందుకు ఎయిర్‌టెల్ ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ విషయాన్ని ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ పేర్కొంది. దాంతో తమ యూజర్లకు స్టార్‌లింక్ హైస్పీడ్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించనున్నట్లు చెప్పింది. అయితే, స్టార్‌లింక్ శాటిలైట్ కమ్యూనికేసన్ సేవలకు కేంద్రం అనుమతి ఇస్తేనే ఈ ఒప్పందం అమలు ఆధారపడి ఉంటుందని ఎయిర్‌టెల్ వెల్లడించింది. భారత్‌లోని యూజర్లకు స్టార్‌లింక్ సేవలను అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో కలిసి పని చేయడం ఓ కీలకమైన మైలురాయని, తర్వాతి తరం శాటిలైట్ కనెక్టివిటీని యూజర్లకు అందించాలనే తమ నిబద్ధతకు ఇది తార్కాణమని ఎయిర్‌టెల్ ఎండీ, వైస్ చైర్మన్ గోపాల్ విట్టల్ పేర్కొన్నారు. స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం నేపథ్యంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాలకు సైతం హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించే సామర్థ్యం ఎయిర్‌టెల్‌కు కలుగుతుంది. దాంతో ప్రతి వ్యక్తికి, వ్యాపారాలకు, కమ్యూనిటీలకు వేగవంతమైన ఇంటర్నెట్ లభిస్తుంది. ఒప్పందం మేరకు ఎయిర్‌టెల్ రిటైల్ స్టోర్స్‌లో స్టార్‌లింక్ పరికరాలు అందుబాటులోకి ఉంటాయి. ఎయిర్‌టెల్ స్టోర్స్‌లో స్టార్‌లింక్ పరికరాలను విక్రయిస్తారు. వాటితో ఎయిర్‌టెల్ వినియోగదారులకు నేరుగా స్టార్‌లింక్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందుతాయని విట్టల్ పేర్కొన్నారు. ఎయిర్‌టెల్ ఇప్పటికే శాటిలైట్ ఇంటర్నెట్‌ను అందిస్తోంది. యూటెల్‌సాట్ వన్‌వెబ్‌తో భాగస్వామ్యంతో ఇంటర్నెట్ సేవలను అందిస్తున్నది. తాజాగా స్టార్‌లింక్‌తో ఒప్పందం నేపథ్యంలో మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ కవరేజ్ విస్తరించనున్నది.

## ట్రిలియన్ డాలర్లు ఆవిరి.. అమెరికా మార్కెట్ కుదేలు



ట్రంప్ ఇచ్చిన షాక్‌తో ఇన్వెస్టర్లు భయపడ్డారు. దీంతో వాళ్లు మార్కెట్ షేర్లను అమ్మేసుకున్నారు. సోమవారం వాల్ స్ట్రీట్‌లో సుమారు నాలుగు ట్రిలియన్ల డాలర్ల నష్టం జరిగింది. యూఎస్ స్టాక్ మార్కెట్ల నుంచి 4 ట్రిలియన్ డాలర్లు ఆవిరైపోయాయి. ట్రంప్ ఆర్థిక విధానాల వల్ల మార్కెట్లు షేక్ అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వాల్ స్ట్రీట్‌కు చెందిన అన్ని ప్రధాన ఇండెక్స్‌లు సోమవారం ట్రేడింగ్‌లో వడిదిడుకులు ఎదుర్కొన్నాయి.డౌ, ఎస్ అండ్ పీ 500, నాక్‌డాక్ మార్కెట్లు .. తీవ్ర వత్తిడికి లోనయ్యాయి. డౌ ఇండెక్స్ ట్రేడింగ్‌లో సుమారు 890 పాయింట్లు తక్కువ వద్ద ముగిసింది. ఇక ఎస్ అండ్ పీ 500.. 2.7 శాతం తక్కువ ట్రేడ్ అయ్యింది. టెకీ కంపెనీలు ఉండే నాస్‌డాక్ 4 శాతం నష్టపోయినట్లు తెలుస్తోంది. నవంబర్‌లో దేశాధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి అమెరికా మార్కెట్లు డౌన్ అవుతూనే వస్తున్నాయి.

## జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితం!!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ ఈ నెల మూడో వారంలో, 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుంది. ఇప్పటి వరకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ? మజాను ఆస్వాదించిన క్రికెట్ ప్రియులు, ఇప్పుడు ఐపీఎల్ కొత్త సీజన్‌పై దృష్టి పెట్టారు. క్రికెట్ అభిమానుల కోసం, ముకేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో 100 రూపాయల రీఛార్జ్ ప్లాన్‌ను పరిచయం చేసింది. కొన్నాళ్ల క్రితం లాంచ్ అయిన ఈ కొత్త ప్లాన్ "డేటా ఓన్లీ" రీఛార్జ్ ప్యాక్. దీనిలో 100 రూపాయల రీఛార్జ్‌తో మీకు 5 జీబీ డేటా, 90 రోజుల జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ? లభిస్తుంది. డేటా ప్రయోజనాలతో కూడిన ఈ ప్యాక్ ప్రస్తుతం జియో రీఛార్జ్ ప్లాట్‌ఫామ్ లో అందుబాటులో ఉంది. జియో సినిమా డిస్నీ హాట్‌స్టార్ విలీనం తర్వాత, రిలయన్స్ జియో తన అన్ని రీఛార్జ్ ప్లాన్‌ల నుంచి బేసిక్ జియో సినిమా బెనిఫిట్‌ను తొలగించింది. ఈ నేపథ్యంలో, మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే 18వ సీజన్ ఫీవర్‌ను మీరు మిస్ కాకూడదు అనుకుంటే జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలి. ఈ ప్యాక్ తీసుకుంటే 90 రోజులు చెల్లుబాటు గడువు ఉంటుంది. దీనిలో యూజర్‌కు మొత్తం 5 జీబీ హై స్పీడ్ ఇంటర్నెట్ లభిస్తుంది. 5 జీబీ పరిమితి అయిపోయిన తర్వాత కూడా డేటా అందుబాటులో ఉంటుంది. కాకపోతే, అప్పుడు ఇంటర్నెట్ వేగం 64 కేబీపీఎస్ కు పరిమితం అవుతుంది. జియో 100 రూపాయల ప్రీపెయిడ్ ప్లాన్‌ను బడ్జెట్ ఫ్రెండ్లీ ప్లాన్ అని చెప్పుకోవచ్చు. దీని ద్వారా మీరు స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టీవీలో 1080p రిజల్యూషన్‌లో 90 రోజుల పాటు కంటెంట్ చూడవచ్చు. ఇది అభిమానులకు బెస్ట్ ఆప్షన్ అవుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, దీనిలో కాలింగ్ లేదా ఎస్ఎంఎస్ సౌకర్యం ఉండదు. జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌తో కూడిన ఈ కొత్త 'డేటా ఓన్లీ ప్యాక్'ను యాక్టివేట్ చేయడానికి, వినియోగదారులు బేస్ ప్లాన్ తీసుకోవాలి లేదా మీ ఫోన్‌లో ఇప్పటికే ఉండాలి. ఐపీఎల్ ప్రియుల కోసం మరో రెగ్యులర్ ప్లాన్ కూడాలో లిస్ట్ అయి ఉంది, దానిలోనూ జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ పొందొచ్చు. ఆ ప్లాన్ ధర 149 రూపాయలు, 90 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. దీనిలో కంటెంట్‌ను కేవలం ఒక్క పరికరంలో మాత్రమే చూడగలరు. ఇది ప్రీమియం ప్లాన్ కాదు కాబట్టి ప్రకటనలు కూడా ఉంటాయి. అయితే, 100 రూపాయల ప్లాన్‌లో, వినియోగదారులు స్మార్ట్‌ఫోన్ & స్మార్ట్‌టీవీ రెండింటిలోనూ మ్యాచ్‌లను చూడొచ్చు. ఇంకా, జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమ్ అవుతున్న వెబ్ సిరీస్‌లు, సినిమాలను కూడా 1080పీ రిజల్యూషన్‌లో వీక్షించవచ్చు. దీనితో పోలిస్తే, జియో హాట్‌స్టార్ సూపర్ ప్లాన్‌కు సమానమైన స్టాండ్ ఎలోన్ రీఛార్జ్ ప్లాన్ మరొకటి ఉంది, దాని ధర 299 రూపాయలు.

## రిషబ్ పంత్ ఇంట్లో వివాహ వేడుకలు..



టీమిండియా స్టార్ క్రికెటర్లు ఉత్తరాఖండ్ లోని ముస్సోరీలో వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ సోదరి సాక్షి పంత్ వివాహానికి హాజరుకానున్నట్లు తెలుస్తోంది. రిషబ్ పంత్ సోదరి వివాహ వేడుకలు మంగళవారం, బుధవారం ముస్సోరీని ఓ ప్రాంతంలో జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహానికి భారత కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని హాజరుకానున్నారు. రిషబ్ సోదరి సాక్షి పంత్ వ్యాపారవేత్త అంకిత్ చౌదరిని వివాహం చేసుకోబోతోంది. దాదాపు తొమ్మిది సంవత్సరాలు డేటింగ్ చేసిన తర్వాత వీరిద్దరూ గత సంవత్సరం నిశ్చితార్థం చేసుకున్నారు. 2024 జనవరిలో లండన్ లో జరిగిన ఈ జంట నిశ్చితార్థ వేడుకకు భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని కూడా హాజరయ్యారు. యూకేలో చదువుకున్న సాక్షి పంత్ సోషల్ మీడియాలో భారీగా ఫాలోవర్లను కలిగి ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ విజేత అయిన భారత జట్టులో రిషబ్ పంత్ సభ్యుడిగా ఉన్నాడు. భారత్ ఫైనల్లో న్యూజిలాండ్ ను ఓడించి మూడోసారి టైటిల్ ను గెలుచుకుంది. డిసెంబర్ 2022లో ఈ వికెట్ కీపర్-బ్యాటర్ ఒక ఘోర కారు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నాడు. అనేక శస్త్రచికిత్సలు, సుదీర్ఘ కాలం తర్వాత క్రికెట్ లోకి తిరిగివచ్చాడు. భారత్ టీ-20 ప్రపంచ కప్ గెలవడంలో సహాయం చేశాడు. టెస్టుల్లోకి తిరిగి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 2024లో మ్యాచ్ విన్నింగ్ సెంచరీ చేశాడు అత్యధిక టెస్ట్ సెంచరీలు చేసిన భారత వికెట్ కీపర్ గా ధోని రికార్డును సమం చేశాడు. గత నవంబర్‌లో జెడ్డాలో 2025 ఐపీఎల్ మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ రూ.27 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత రిషబ్ పంత్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ ను కొనుగోలు చేయడానికి పంజాబ్ కింగ్స్ నిర్ణయించిన రూ. 26.75 కోట్ల బిడ్ ను లక్నో అధిగమించింది. మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే ఐపీఎల్ 2025లో రిషబ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ గా అధికారికంగా ప్రకటించబడిన సంగతి తెలిసిందే.

# స్పోర్ట్స్

## నాకు రావాల్సిన గుర్తింపు రావడం లేదు

### టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్



కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కెప్టెన్‌గా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ గెలిచినా.. తనకు రావాల్సిన గుర్తింపు రాలేదని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. అయినా తాను హార్డ్ వర్క్‌ను కొనసాగించానని తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోనే కేకేఆర్ టైటిల్ గెలిచింది. శ్రేయస్ అయ్యర్ కంటే ఆ జట్టు మెంటార్‌గా గౌతమ్ గంభీర్‌కే ఎక్కువ గుర్తింపు లభించింది.కెప్టెన్‌గా టైటిల్ అందించినా.. శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దాంతో అతను ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి రాగా.. పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసి తమ కెప్టెన్‌గా నియమించింది. తాజాగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అసాధారణ బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. 5 మ్యాచ్‌ల్లో 243 పరుగులు చేశాడు. మిడిలార్డర్‌లో అక్షర్ పటేల్, విరాట్ కోహ్లీలతో కలిసి కీలక భాగస్వామ్యాలను నమోదు చేశాడు. %జ%ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించడం చాలా సంతృప్తినిచ్చింది. నిజం చెప్పాలంటే.. ఇదో ఒక ప్రయాణం. నా జీవితంలోని ఈ దశలో నేను చాలా నేర్చుకున్నాను. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం నేను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాను. దాంతో నేను ఎక్కడ తప్పు చేశాను? ఏమి చేయాలా? నా ఫిట్‌నెస్ ఎంత మెరుగుపర్చుకోవాలి? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. ఒక టైమ్ టేబుల్ సిద్ధం చేసుకొని నా శిక్షణను కొనసాగించాను. నేను మెరుగుపరుచుకోవాల్సిన నైపుణ్యాలపై ఫోకస్ పెట్టాను. దేశవాళీ క్రికెట్‌లో వరుసగా మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఫిట్‌నెస్ మెరుగుపరుచుకోవడం ఎంత ముఖ్యమో నాకు తెలుసొచ్చింది. ఈ ఏడాది ఆరంభంలోనే నా సమస్యలను గుర్తించాను. ఈ విషమ దశ నుంచి నేను బయటపడిన విధానం, ఈ పరిస్థితులను నేను హ్యాండిల్ చేసిన తీరు.. మరీ ముఖ్యంగా నన్ను నేను నమ్ముకోవడం చాలా సంతోషాన్నిచ్చింది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.



# కుర్ర హీరోయిన్స్‌కు గుబులు పుట్టిస్తున్న హరితేజ..

## -చూస్తే ఫిదా అవ్వాల్సిందే.

తెలుగు ప్రేక్షకులకు హరితేజ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సీరీయల్స్ ద్వారా మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈమె.. పలు టీవీషోలో కనిపించి మెప్పించింది. అలాగే సినిమాలతో పాటు బిగ్ బాస్ గేమ్ షోలోనూ కనిపించి ఆకట్టుకుంది. మనసు మమత, రక్త సంబంధం, అభిషేకం, తాళి కట్టు శుభవేళ, శివరంజని, కన్యాదానం ఇలా పలు సీరియల్స్ లో నటించింది హరితేజ. అలాగే సినిమాల్లోనూ చక్కటి పాత్రలు చేసి మెప్పించింది. ముఖ్యంగా అ ఆ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అఆ సినిమాతో వెండితెర పై మంచి గుర్తింపు తెచ్చుకుంది హరితేజ. ఈ సినిమాలో హీరోయిన్ సమంత పనిమనిషిగా నటించింది. అలాగే తన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకుంది హరితేజ.ఇక ఆతర్వాత ఎన్టీఆర్ హెూస్ట్ గా వ్యవహరించిన బిగ్ బాస్ సీజన్ 1 లో కంటెస్టెంట్ గా పాల్గొంది. బిగ్ బాస్ లో తన ఆటతో పాటు అల్లరితో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ క్రేజ్ తోనే ఆతర్వాత కొన్ని సినిమాల్లో అవకాశాలు అందుకుంది.ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. అలాగే బిగ్ బాస్ సీజన్ 8లోనూ పాల్గొంది హరితేజ. కాగా ఇప్పుడు సినిమాలతో పాటు సోషల్ మీడియాలో ఎక్కువగా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అంతే కాదు ఈ అమ్మడు గ్లామర్ గేట్లు ఎత్తేసి అందాలతో ఆకట్టుకుంటుంది.




# రికార్డులు సృష్టిస్తున్న ఛావా

## బాహుబలి-2 కలెక్షన్లను అధిగమించి వసూళ్లు

విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకక్కిన 'ఛావా'రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే బీటౌన్‌లో ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకోగా.. తాజాగా మరో మైలురాయిని చేరుకుంది. సినీ ఇండస్ట్రీలో చరిత్ర సృష్టించిన 'బాహుబలి 2' రికార్డును అధిగమించింది. దీంతో విక్కీ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'బాహుబలి 2' అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినిమాకు గుర్తింపుతెచ్చింది. దేశవ్యాప్తంగానూ విడుదలైన అన్ని ప్రాంతాల్లో భారీ వసూళ్లు సొంతం చేసుకుంది. హిందీలో ఈ చిత్రం రూ.510 కోట్లు వసూళ్లు రాబట్టింది. ఇప్పుడీ కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. ఫిబ్రవరి 14న విడుదలైన 'ఛావా' ఇప్పటివరకూ బీ టౌన్‌లో రూ.516 కోట్లు వసూళ్లు చేసింది. దీంతో 25 రోజుల్లోనే బాలీవుడ్‌లో 'బాహుబలి 2' రికార్డును అధిగమించి చరిత్ర సృష్టించింది. అంతేకాదు హిందీ చలనచిత్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన ఆరో సినిమాగా 'ఛావా' నిలిచింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ విడుదల గురించి సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీని డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. థియేటర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఏప్రిల్ 11 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వార్తలు వస్తున్నాయి . త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందంటూ పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. ఈ చిత్రం ఓటీటీ విడుదలయ్యాక అక్కడ కూడా రికార్డులు నెలకొల్పడం ఖాయంగా కనిపిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ ఆయన భార్య యేసుబాయి భోంస్లే పాత్రలో రష్మిక జీవించేశారు.



# సమంతతో మరోమారు నందిని మూవీ



స్టార్ బ్యూటీ సమంత, టాలీవుడ్ స్టార్ దర్శకురాలు నందినిరెడ్డితో మళ్లీ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన జబర్దస్త్, ఓ బేబీ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జోడీ మళ్లీ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నట్లు తెలుస్తోంది. సమంత సొంత ప్రొడక్షన్ అయిన ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని సమాచారం. ఈ సినిమా రీమేక్ కాకుండా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో రూపొందనుందని నందిని రెడ్డి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ÷నిమాల విషయానికి వస్తే.. గతేడాది సిటాడెల్: హనీ బన్నీ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సామ్. స్పై థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించాడు. రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించగా.. కే కే మీనన్, సికందర్ ఖేర్, సాకిబ్ సలీం తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.

# నీ నుండి ఇలాంటివి ఊహించలేదు..

## శేఖర్ మాస్టర్‌ని దుమ్మెత్తిపోస్తున్న నెటిజన్స్

టాలీవుడ్ బెస్ట్ కొరియోగ్రాఫర్స్‌లలో శేఖర్ మాస్టర్ తప్పక ఉంటారు. ఎంతో కష్టపడి ఆయన ఈ స్థాయికి వచ్చారు. గ్రూప్ డ్యాన్సర్లలో ఒకరిగా అతి సాధారణ స్థాయి నుంచి కెరీర్ ప్రారంభించి ఇప్పుడు స్టార్ హీరోల సినిమాలకు కొరియోగ్రఫి చేస్తున్న శేఖర్ మాస్టర్ కొందరు హీరోలకి ఫేవరేట్ డ్యాన్స్ మాస్టర్. ఇప్పుడు ఆయన సినిమాలతో పాటు బుల్లితెరపైనా పలు షోలకు జడ్జిగా చేస్తూ రెండు చోట్లా తన మార్క్ చూపిస్తున్నారు. కెరీర్‌లో ఎన్నో అవమానాలు, చీత్కారాలు, తినడానికి తిండి లేక ఎన్నో ఇబ్బందులు పడ్డ శేఖర్ మాస్టర్ ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నాడు.ఒకప్పుడు 75 రూపాయలు ఇస్తే తనకు రూ.కోటి దొరికినంత ఆనందం కలిగేదని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు శేఖర్ మాస్టర్ . తనకు డ్యాన్స్ , సినిమా తప్పించి ఏం తెలియదని ఎన్నోసార్లు ఎడిపించారు శేఖర్ మాస్టర్. అయితే క్రియేటివిటీ పేరుతో ఐటెం సాంగ్స్, స్పెషల్ డ్యాన్స్ నెంబర్స్ , రొమాంటిక్ డ్యూయెట్స్ ను దిగజారుస్తున్నారను. మిస్టర్ బచ్చన్ సినిమాలోని పాటకే శేఖర్ మాస్టర్ , హరీష్ శంకర్ ను దారుణంగా ట్రోల్ చేశారు జనాలు. అయితే సినిమా వరకు ట్రోలింగ్ మొత్తం హరీష్ శంకర్ మీదకు మళ్లిపోయింది. ఇప్పుడు రాబిన్ హుడ్ పాట విషయంలో శేఖర్ మాస్టర్‌ని దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. చిత్రంలో 'అదిదా సర్‌ప్రైజు' అనే పాట కేతిక వర్మపై తెరకెక్కించగా, అందులో స్టెప్పులు మంచి క్రేజీ ఉన్నాయి. కేతిక కూడా హుషారుగా చిందులేసింది. అయితే.. ఓ హుక్ స్టెప్ మాత్రం విమర్శలకు తావిచ్చింది. అమ్మాయిలతో ఇలాంటి స్టెప్పులు వేయిస్తున్నప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. అది ఐటెమ్ పాటే అయ్యి ఉండొచ్చు . కాని హద్దులు మీరకూడదు అని అంటున్నారు. కేతిక వేసుకున్న కాస్ట్యూమ్ కి ఆ స్టెప్.. ఊర్లలో జాతర్లప్పుడు ట్రాక్టర్ల మీద వేసే స్టెప్పులను తలపించింది. స్కర్ట్ లేపే ఈ స్టెప్పులకి అందరు శేఖర్ మాస్టర్‌ని తిట్టిపోస్తున్నారు. సినిమాకి ఇది ఎఫెక్ట్ పడుతుందేమో అని నితిన్‌ని హెచ్చరిస్తున్నారు. మొన్నామధ్య వచ్చిన "డాకు మహారాజ్" సినిమాలోని "దబిడి దిబిడి" సాంగ్ కి కూడా శేఖర్ మాస్టర్‌ని విమర్శించిన విషయం తెలిసిందే.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com